



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 154 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : తాడేపల్లిగూడెం బుధవారం 15 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 154 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM WED 15 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

## ఛత్తీస్‌గఢ్‌లోని పవర్ ప్లాంట్‌లో పేలుడు... 9 మంది మృతి

- శక్తి జిల్లాలోని సింగితరాయ్ గ్రామంలోని వేదాంత పవర్ ప్లాంట్‌లో ప్రమాదం
- బాయిలర్ ట్యూబ్‌లో పేలుడు
- 30 మందికి పైగా గాయాలు




పెన్ పవర్ డెస్క్:ఛత్తీస్‌గఢ్‌లోని వేదాంత పవర్ ప్లాంట్‌లో భారీ పేలుడు చోటుచేసుకుంది. శక్తి జిల్లాలోని సింగితరాయ్ గ్రామంలోని ఈ విద్యుత్ ప్లాంట్‌లో మధ్యాహ్నం బాయిలర్ మిగతా 2లో

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వండి

### ఏపీలోని అన్ని పార్టీలకు సీఎం చంద్రబాబు లేఖ

- మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు కోరుతూ సీఎం చంద్రబాబు లేఖ
- రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, ఎంపీలకు కీలక విజ్ఞప్తి
- 2029 ఎన్నికల నుంచే 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని పిలుపు
- ఇది పార్టీలకు అతీతమైన, దేశ గౌరవానికి సంబంధించిన విషయమని వెల్లడి
- ప్రధాని మోదీ సంకల్పాన్ని సమష్టిగా బలపరుద్దామని చంద్రబాబు విజ్ఞప్తి



పెన్ పవర్ డెస్క్:చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన 'నారీ శక్తి వందన్ అధినియం'పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ముందడుగు వేశారు. ఈ చారిత్రక బిల్లుకు సంపూర్ణ మద్దతు కూడగట్టే లక్ష్యంతో ఆయన రాష్ట్రంలోని అన్ని రాజకీయ మిగతా 2లో



## దివ్యాంగ విద్యార్థుల ఎవరెస్ట్ సాహసయాత్ర...

### జెండా ఊపి ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

- ప్రత్యేక అవసరాలు గల 21 మంది విద్యార్థుల ఎవరెస్ట్ బేస్ క్యాంప్ యాత్ర ప్రారంభం
- దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ వినూత్న కార్యక్రమం
- ఉండవల్లిలో యాత్రను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్
- కసి, పట్టుదలే మనల్ని ఉన్నత శిఖరాలకు చేర్చుతాయని విద్యార్థులకు ఉద్బోధ
- సమాజంలో మార్పు కోసం ఇలాంటి ప్రతిభావంతులను ప్రోత్సహిస్తామన్న మంత్రి

పెన్ పవర్ డెస్క్:కసి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని, ఎదు రయ్యే సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయిం చాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సమగ్రశిక్ష ఆధ్వర్యంలో దేశ చరిత్రలోనే ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రత్యేక అవసరాలు గల 21 మంది దివ్యాంగ విద్యార్థుల బృందం చేపట్టనున్న నేపాల్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను మంత్రి లోకేశ్ మంగళవారం ఉండవల్లిలోని మిగతా 2లో

## ఆ సోషల్ మీడియా ట్రోలింగ్ అంతా ఒక ఆర్గనైజ్డ్ క్రైమ్

- రెడ్ బుక్ పేరుతో లోకేశ్ అల్లకల్లోలం సృష్టిస్తున్నారన్న భరత్
- అమరావతి కోసం రూ. 2 లక్షల కోట్లు అప్పులు చేయడం అసాధ్యమని వ్యాఖ్య
- జగన్ కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో ట్రోల్స్ చేయిస్తున్నారని మండిపాటు




పెన్ పవర్ డెస్క్:ఏపీలో కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత, మాజీ ఎంపీ మార్గాని భరత్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జయంతికి, మిగతా 2లో

# క్వాంటం రంగంలో ఏపీ పయనీర్...

## టెస్ట్‌బెడ్‌లను జాతికి అంకితం చేసిన సీఎం చంద్రబాబు

- అమరావతిలో దేశంలోనే తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీల ప్రారంభం
- క్వాంటం టెక్నాలజీకి అమరావతిని లాంచ్‌ప్యాడ్‌గా మారుస్తామన్న సీఎం చంద్రబాబు
- ఏఐ, క్వాంటం నైపుణ్యాల్లో 45 లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని ప్రణాళిక
- డిసెంబరు నుంచి అమరావతి క్వాంటం వ్యాలీని ప్రారంభించనున్నట్టు వెల్లడి
- స్వదేశీ పరిజ్ఞానంతో క్వాంటం టెస్ట్‌బెడ్‌లను అభివృద్ధి చేసినట్టు తెలిపిన ప్రభుత్వం




పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం టెక్నాలజీ రంగంలో సరికొత్త చరిత్రను లిఖించింది. ప్రపంచ క్వాంటం దినోత్సవం, అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని దేశంలోనే తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలను రాష్ట్రంలో ఆవిష్కరించారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో '1ఎస్', గన్నవరంలోని మేధా టవర్స్‌లో '1క్యూ' పేరిట ఏర్పాటు చేసిన క్వాంటం హార్డ్‌వేర్ టెస్ట్‌బెడ్‌లను ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం జాతికి అంకితం చేశారు. ఈ చరిత్రాత్మక కార్యక్రమంతో ఆంధ్రప్రదేశ్, క్వాంటం కంప్యూటింగ్ ఉపకరణాలను పరీక్షించి, ధ్రువీకరించే సామర్థ్యం కలిగిన తొలి రాష్ట్రంగా అవతరించింది.

**రాష్ట్ర భవిష్యత్తుకు సరికొత్త దిశ.. దేశంలో తొలి క్వాంటం ఫెసిలిటీలు ప్రారంభం**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మా ట్లాడుతూ, క్వాంటం సైన్స్ వందేళ్లు పూర్తి చేసుకున్న వేళ, ప్రపంచ క్వాంటం దినోత్సవాన ఈ ఫెసిలిటీలను ప్రారంభించుకోవడం ద్వారా చరిత్ర సృష్టించామని అన్నారు. "విజ్ఞానమే సామాజిక ప్రగతికి చిహ్నం అని చెప్పిన అంబేద్కర్ గారి జయంతి నాడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 1ఎస్ ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీ, మేధా టవర్స్‌లో 1క్యూ క్వాంటం సిస్టమ్‌ను ఏర్పాటు చేశాం. ఈ టెస్ట్‌బెడ్‌లను పరిశోధకులకు, కంపెనీలకు, విద్యార్థులకు అందుబాటులో ఉంచుతున్నాం" అని తెలిపారు. భారత తొలి ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీలకు, అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, కార్యదర్శి అభయ్ కరాందికర్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

**క్వాంటం టెక్నాలజీకి అమరావతి లాంచ్‌ప్యాడ్**

"పారిశ్రామిక రంగానికి విద్యుత్ ఎంత కీలకమో, డిజిటల్ యుగానికి ఇంటర్నెట్ అంతే ముఖ్యం. ఆధునిక ఆవిష్కరణలకు క్వాంటం టెక్నాలజీ అంతకన్నా ప్రధానం" అని చంద్రబాబు నొక్కి చెప్పారు. భవిష్యత్తును శాసించే శక్తి క్వాంటం సాంకేతికతలోనే ఉందని, అందుకే అమరావతిని క్వాంటం టెక్నాలజీకి లాంచ్‌ప్యాడ్‌గా మారుస్తున్నామ ని స్పష్టం చేశారు. ఐటీ రంగంలో తెలుగువారు పోషించిన కీలక పాత్రను మిగతా 2లో



## అమరావతి కాదు.. ప్రజలు 'చంద్రావతి' అని పిలుస్తున్నారు

- అమరావతిని ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్న చింతా మోహన్
- తిరుపతిని రాజధానిగా చేయాలని సూచన
- నియోజకవర్గాల విభజన దేశ విభజన భావజాలానికి దారి తీయవచ్చని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాజధాని అంశంపై కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రె స్ నేత చింతా మోహన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢి ల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, అమరావతి నిర్మాణంపై అభ్యంతరాలు వ్యక్తం మిగతా 2లో

## మోదీకి ట్రంప్ ఫోన్...

### 40 నిమిషాల పాటు సంభాషణ

- ఈ సంవత్సరం వీరిద్దరు ఫోన్‌లో మాట్లాడుకోవడం ఇది మూడోసారి
- ద్వైపాక్షిక సహకారం సాధించిన పురోగతిపై చర్చించినట్లు వెల్లడి
- పశ్చిమాసియా ఉద్రిక్తతలు, హర్మూజ్ జలసంధిపై చర్చించామన్న మోదీ

మిగతా 2లో





## బీహార్ నూతన ముఖ్యమంత్రిగా సామ్రాట్ చౌదరి

- బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఎన్నికైన సామ్రాట్ చౌదరి
- నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం
- కుష్వాహా సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి

మిగతా 2లో

## నియోజకవర్గాల పునర్విభజన...

### 543 నుంచి 850కి పెరగనున్న లోక్ సభ స్థానాలు


- ఈ నెల 16న పార్లమెంటులో పునర్విభజన, మహిళ్ రిజర్వేషన్ బిల్లులు
- బిల్లులకు సంబంధించి ఎంపీలకు సమాచారం
- రాష్ట్రాల్లో 815 వరకు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 35 వరకు సీట్లు పెరిగే అవకాశం



పెన్ పవర్ డెస్క్:నియోజకవర్గాల పునర్విభజన బిల్లు ప్రకారం, లోక్ సభ సీట్లు 543 నుంచి 850కు పెరిగే అవకాశం ఉంది. ఈ నెల 16న నియోజకవర్గాల పునర్విభజ న బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకు సంబంధించి పార్లమెంటరీ వ్యవహారా లశాఖ ఎంపీలకు సమాచారం ఇచ్చింది. బిల్లులకు సంబంధించిన ప్రతులను పంపించింది.పునర్విభజన బిల్లు ప్రకారం రాష్ట్రాల్లో మిగతా 2లో

## నన్ను నమ్మండి... ఇవి మోసపూరితమైనవి కావు

### తమిళనాడు ఓటర్లపై విజయ్ హామీల వర్షం



- తిరుప్పూర్ ఎన్నికల సభలో కీలక హామీలు ప్రకటించిన టీవీకే అధినేత విజయ్
- చేనేత కార్మికులు, రైతులు, ప్రభుత్వ ఉద్యోగులే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలు
- ఏప్రిల్ 16న పార్టీ పూర్తిస్థాయి మేనిఫెస్టో విడుదల చేస్తామని వెల్లడి
- తమిళనాడులో 'విజిల్ విప్లవం' కోసం తనకు మద్దతు ఇవ్వాలని ప్రజలకు పిలుపు

పెన్ పవర్ డెస్క్:మిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు, ప్రముఖ నటుడు విజయ్.. తన ఎన్నికల ప్రచారంలో హామీల వర్షం కురిపించారు. తమిళనా డు రాజకీయాల్లో కీలకమైన కొంగు ప్రాంతంలోని టెక్స్‌టైల్ హబ్‌గా పేరుగాంచిన తిరుప్పూర్‌లో మంగళవారం జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు, రైతులు, చిన్న మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ), ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని పలు కీలక సంక్షేమ పథకాలను ప్రకటించారు. తమ పార్టీ పూర్తిస్థాయి ఎన్నికల మేనిఫెస్టోను ఏప్రిల్ 16న పుస్తక మిగతా 2లో

## తెలంగాణలో మండుతున్న ఎండలు... పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

- పలు ప్రాంతాల్లో 42 డిగ్రీలుగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు
- ఉదయం 9 నుంచి భానుడి భగభగ
- గురువారం నుంచి మరింత పెరగనున్న ఎండల తీవ్రత



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారింది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయి. ఉదయం తొమ్మిది గంటల నుంచే భానుడి భగభగతో ప్రజలు మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

### ప్రభుత్వ నిర్లక్ష్యం.. విద్యార్థులపై భారం!

ఇటీవల రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ వ్యవస్థ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సంవత్సరాలుగా చెల్లించకపో వడంతో విద్యార్థులు, విద్యాసంస్థలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి.. ఫలితంగా ప్రైవేటు కళాశాలలు నేరుగా విద్యార్థుల నుంచే ట్యూషన్ ఫీజులు వసూలు చేయడం ప్రారంభించాయి. ఫీజు చెల్లించలేని విద్యార్థుల నుండి బాండ్ అఫిడవిట్లు తీసుకుని, సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధించే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ బకాయిలు సరిగ్గా విడుదల చేయకపోవడంతో ప్రభుత్వ కళాశాలలు సైతం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయి. చిన్న ప్రైవేటు విద్యాసంస్థలు వడ్డీలకు అప్పులు తెచ్చుకొని నిర్వహణ సాగిస్తున్నాయి. ఇదే సమయంలో, ప్రభుత్వ జీవోల ప్రకారం విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేయరాదనే నిబంధనల కారణంగా ప్రైవేటు కళాశాలలు తమ కార్యకలాపాలను కొనసాగించలేకపోతున్నామని ఇటీవలే కోర్టును ఆశ్రయించి విద్యార్థుల నుంచే ఫీజులు వసూలు చేసుకునే అనుమతిని ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశాయి. అయితే ప్రభుత్వం తరపున కౌంటర్ అఫిడవిట్ సమర్పణలో జాప్యం జరగడం, పలుమార్లు అవకాశం ఇచ్చినప్పటికీ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడంతో, కోర్టు పిటిషనర్ల అభ్యర్థనను మధ్యంతర చర్యగా ఆమోదించింది. ఈ ఆదేశాలు 2026-27 విద్యా సంవ త్సరానికి వర్తించనున్నాయి. ఈ నెల 30లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి మరో అవకాశం ఇచ్చింది.

అయితే ఈ జాప్యం ప్రభుత్వ వైఖరిపై అనుమానాలు కలిగిస్తోంది. ప్రస్తుతం పరిస్థితి చూస్తే, ఒకవైపు ప్రభుత్వం ప్రైవేటు విద్యాసంస్థల్లో చేరేందుకు ప్రోత్సహిస్తూనే, మరోవైపు తగిన ఆర్థిక మద్దతు అందించడంలో విఫలమవుతోంది. గ్లోబలైజేషన్, మార్కెటీకరణ ప్రభావంతో విద్య, వైద్యం వంటి సేవా రంగాల నుండి ప్రభుత్వం క్రమంగా వైదొలుగుతోంది. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు తగిన మౌలిక సదుపాయాలు, సిబ్బంది లేకపోవడం పరిస్థితిని మరింత దిగజారుస్తోంది. అదే సమయంలో ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలు భారీ ఫీజులు వసూలు చేస్తూ, విద్యను పేదలకు అందకుండా చేస్తున్నాయి. విద్యారంగం లాభాపేక్షకు లోబడి ఉండకూడదనే సూత్రాన్ని 'మోడ్రన్ డెంటల్ కాలేజ్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఒ ఇతరులు వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర -2009' కేసు స్పష్టం చేసినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టుబడిదారులు విద్యను వ్యాపారంగా మార్చేశారు.. ఇటీవల హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఆదేశాలు కూడా ఈ ధోరణికి చట్టబద్ధత కల్పిస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో విద్యార్థి సంఘాలు, కళాశాల యాజమాన్యాలు చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం కొంత మేర నిధులు విడుదల చేసింది. అయితే అవి మొత్తం బకాయిలతో పోలిస్తే చాలా తక్కువగా ఉన్నాయి. అందుకే ప్రభుత్వం ప్రతీ విద్యా సంవత్సరం పూర్తయ్యేలోపు మొత్తం ఫీజులను విడుదల చేసే విధానాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉంది. అలాగే ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచిత ఉన్నత విద్యను అందిస్తే ప్రభుత్వంపై భారం తగ్గుతుంది. దీనిని అన్ని ప్రభుత్వాలు అమలు చేసేలా చట్టబద్ధత కల్పించాలి. అలాగే కోర్టు సైతం మాండమస్ రిట్ (ప్రభుత్వ సంస్థలు తమ బాధ్యతలను నిర్వర్తించేందుకు కోర్టు ఇచ్చే ఆదేశం) జారీ చేసి పెండింగ్‌లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, భవిష్యత్తులో ఈ సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించాల్సిన అవసరం ఉంది. లేకపోతే, సామర్థ్యం లేని పేదలకు ఉన్నత విద్య అందని ద్రాక్షగా మారుతోంది.

# క్వాంటం రంగంలో ఏపీ పయనీర్...

## టెస్ట్‌బెడ్‌లను జాతికి అంకితం చేసిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజి తరువాయి

గుర్తుచేస్తూ, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీకి కూడా ఆంధ్రప్రదేశ్ వేదికగా మారడం గర్వకారణమని అన్నారు. ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలోని 'అమరావతి 1ఎస్' కంప్యూటర్ పరిశోధనలకు, మేధా టవర్స్‌లోని 'అమరావతి 1క్యూ' కంప్యూటర్ పారిశ్రామిక వినియోగానికి ఎంతగానో తోడ్పడతాయని వివరించారు.

**క్వాంటం రంగంలో 'ఆత్మనిర్భర్' ఆంధ్రప్రదేశ్**

కేవలం 8 నెలల్లోనే ఈ క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలు వాస్తవ రూపం దాల్చాయని ముఖ్యమంత్రి తెలిపారు. "పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో క్వాంటం కంప్యూటర్లను నిర్మించాలని నేను సూచించాను. దాని ఫలితంగానే ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్, బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, పూణెలోని డీఆర్డీఓ వంటి సంస్థల భాగస్వామ్యంతో ఈ టెస్ట్‌బెడ్‌లు సిద్ధమయ్యాయి. వ్యూహాత్మక టెక్నాలజీల్లో ఇకపై భారత్ ఇతర దేశాలపై ఆధారపడాల్సిన అవసరం లేదు. దేశీయంగానే క్వాంటం ఉపకరణాలు తయారు చేయడం 'ఆత్మనిర్భర్' కార్యక్రమంలో కీలకమైన అంశం" అని చంద్రబాబు పేర్కొన్నారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో రూపొందించిన 10 సూత్రాల్లో డీప్ టెక్ ఒక కీలకమైన అంశమని ఆయన గుర్తుచేశారు.

**డిసెంబరు నుంచి అమరావతి క్వాంటం వ్యాలీ**

రాష్ట్రంలో చేపడుతున్న ఇతర అభివృద్ధి కార్యక్రమాలను కూడా చంద్రబాబు వివరించారు. "కృష్ణా నదీ తీరంలో అమరావతిని బ్లూ-గ్రీన్ సిటీగా, నెట్ జీరో కాన్సెప్టుతో నిర్మిస్తున్నాం. తిరుపతిలో స్పేస్ సిటీ, ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, విశాఖలో మెడ్‌టెక్, అనంతపురంలో సెమీ కండక్టర్ కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నాం. త్వరలోనే డేటా సెంటర్, ఏఐ మౌలిక సదుపాయాలను ప్రారంభిస్తాం. డిసెంబరు నుంచి అమరావతిలో క్వాంటం వ్యాలీ కూడా ప్రారంభమవుతుంది" అని ప్రకటించారు. 'వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్', 'ప్రతీ వెయ్యి మందికి ఒక స్టార్టప్' లక్ష్యాలతో ముందుకు వెళుతున్నామని తెలిపారు.

**45 లక్షల మందికి నైపుణ్యాభివృద్ధి.. విస్తృత ఉపాధి అవకాశాలు**

సాంకేతికతను కేవలం అనుసరించడమే కాకుండా, ఆవిష్కరణల స్థాయికి ఆంధ్రప్రదేశ్‌ను తీసుకెళ్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఐఐటీ చెన్నై, ఐబీఎం, ఐసర్ సంస్థల భాగస్వామ్యంతో 45 లక్షల మంది యువతకు ఏఐ, క్వాంటం, డేటా సెక్యూరిటీ వంటి ఆధునిక నైపుణ్యాల్లో శిక్షణ ఇస్తామని వెల్లడించారు. దీనివల్ల ఔషధాల ఆవిష్కరణ, వ్యవసాయ ఉత్పాదకత, రక్షణ పరిశోధన, లాజిస్టిక్స్, క్రయోజెనిక్స్ వంటి రంగాల్లో వినూత్న ఆవిష్కరణలు వస్తాయని, డిజిటల్ లావాదేవీలు మరింత సురక్షితంగా మారతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**తొలి క్వాంటం టెస్ట్ ఫెసిలిటీ కలిగిన రాష్ట్రంగా ఏపీ**

మైనస్ 273 డిగ్రీల అత్యంత శీతల ఉష్ణోగ్రత వద్ద క్వాంటం హార్డ్‌వేర్, సెమీ కండక్టర్లను పరీక్షించేలా ఈ రిఫరెన్స్ ఫెసిలిటీలను ఏర్పాటు చేశారు. ఈ రెండు టెస్ట్‌బెడ్‌ల ద్వారా క్వాంటం కంప్యూటింగ్ ఉపకరణాలను పరీక్షించి, సర్టిఫై చేసేందుకు అవకాశం ఏర్పడింది. తద్వారా అమరావతి క్వాంటం వ్యాలీ, దేశంలోనే క్వాంటం హార్డ్‌వేర్‌ను ధృవీకరించే సామర్థ్యాన్ని అందిపుచ్చుకుంది.

ఈ కార్యక్రమంలో కేంద్ర శాస్త్రసాంకేతిక శాఖ కార్యదర్శి అభయ్ కరాందికర్, ప్రధాని సాంకేతిక సలహాదారు అజయ్ సూద్ (వర్చువల్‌గా పాల్గొన్నారు), డీఆర్డీఓ డీజీ ఆర్వీ ప్రసాద్, క్యూబిట్ ఫోర్స్ ఫౌండర్ వెంకట సుబ్రమణియన్, ఎస్‌ఆర్‌ఎం వర్సిటీ ప్రెసిడెంట్ సత్యనారాయణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ సోషల్ మీడియా ట్రోలింగ్ అంతా ఒక ఆర్గనైజ్డ్ క్రైమ్

- మొదటి పేజి తరువాయి

వర్ధంతికి తేడా తెలియని నారా లోకేశ్... 'రెడ్ బుక్' పేరుతో రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. జగన్ కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో ఉన్మాదం అనదగ్గ రీతిలో ట్రోలింగ్ జరుగుతోందని అన్నారు. ఫేక్ ఛానల్స్‌తో జగన్ కుటుంబాన్ని టార్గెట్ చేశారని మండిపడ్డారు. సోషల్ మీడియాలో 'ఆర్గనైజ్డ్ క్రైమ్' జరుగుతోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నారా లోకేశ్ కు ఒకటే చెబుతున్నా... అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదు... చట్టం ఎవరికీ చుట్టం కాదు... భవిష్యత్తులో ఆ చట్టం మీ మెడకే చుట్టుకుంటుంది అని హెచ్చరించారు.అమరావతి నిర్మాణం కోసం రూ. 2 లక్షల కోట్లు అప్పులు చేయడం అసాధ్యమని, అందుకే వైఎస్ జగన్ 'మావిగన్' ప్రతిపాదన తెచ్చారని భరత్ స్పష్టం చేశారు. నీళ్లు ఎత్తిపోసే రాజధాని ప్రపంచంలో అమరావతి ఒక్కటేనని ఎద్దేవా చేశారు. జనం లేని అమరావతి కంటే, అన్ని వసతులు ఉన్న మావిగన్‌లో రాజధాని నిర్మించడమే ఉత్తమమని ప్రజల్లో చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. అమరావతిలో రాజధాని కడితే అది నయా రాయపూర్, గాంధీనగర్ లాగా మారుతుందని, సాయంత్రం అయితే అధికారులు విజయవాడకు వెళ్లిపోతారని, అక్కడ ఎవరూ ఉండరని భరత్ వ్యాఖ్యానించారు. మంత్రులకు సింగపూర్‌లో శిక్షణా తరగతులు నిర్వహించాలనుకోవడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. అవినీతి కేసులో జైలుకు వెళ్లిన సింగపూర్ మంత్రి ఈశ్వరన్‌తో శిక్షణ ఇప్పిస్తారా? అని ప్రశ్నించారు. గతంలో అమరావతి రైతులను సింగపూర్ తీసుకెళ్లి, చివరికి గ్రాఫిక్స్ చూపించి నట్టేట ముంచారని ఆరోపించారు.

## నియోజకవర్గాల పునర్విభజన...

## 543 నుంచి 850కి పెరగనున్న లోక్ సభ స్థానాలు

- మొదటి పేజి తరువాయి

815 వరకు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 35 వరకు స్థానాలు పెరిగే అవకాశముంది. దీనితో లోక్ సభ స్థానాలు 543 నుంచి 850కి చేరవచ్చని అంచనా ఉంది. లోక్ సభలో బిల్లు ఆమోదం పొందిన తర్వాత కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్స్ కమిషన్‌ను ఏర్పాటు చేసి సీట్ల పెంపు కార్యక్రమాన్ని వేగంగా పూర్తి చేసి 2029 ఎన్నికల్లో అమలు చేయాలని భావిస్తోంది. సీట్ల పెంపు తర్వాత దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు కూడా పెరుగుతాయి. జనగణన తర్వాత వచ్చిన లెక్కల ఆధారంగా రిజర్వేషన్ ఉంటుంది. అన్ని రాష్ట్రాల్లో సగటున లోక్ సభ, అసెంబ్లీ సీట్లను 50 శాతం పెంచాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

## దివ్యాంగ విద్యార్థుల ఎవరెస్ట్ సాహసయాత్ర...

## జెండా ఊపి ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

- మొదటి పేజి తరువాయి

తన నివాసంలో జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థులతో ఇలాంటి సాహసయాత్ర నిర్వహించడం దేశంలో ఇదే తొలిసారి కావడం విశేషం.ఈ నెల ఏప్రిల్ 15 నుంచి 30వ తేదీ వరకు 16 రోజుల పాటు ఈ సాహసయాత్ర కొనసాగనుంది. ప్రభుత్వ విద్యాసంస్థల్లో 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న 21 మంది విద్యార్థులు (8 మంది బాలికలతో సహా) ఈ బృందంలో ఉన్నారు. వీరంతా సముద్ర మట్టానికి 5,364 మీటర్ల ఎత్తులో ఉన్న ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను అధిరోహించనున్నారు. ఏప్రిల్ 15న మధ్యాహ్నం ఈ బృందం నేపాల్ రాజధాని ఖాట్మండూకు చేరుకొని, అక్కడి నుంచి తమ యాత్రను ప్రారంభిస్తుంది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై ముఖాముఖి నిర్వహించారు. వారిలో స్ఫూర్తి నింపుతూ, "ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులుగా మీరు ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌కు వెళ్లడం చాలా ఆసక్తిగా, గర్వంగా ఉంది. సాధారణ వ్యక్తులలో లేని కృషి, పట్టుదల మీలో ఉన్నాయి. జీవితంలో మీరు ఎన్నో అవమానాలు, మాటలు ఎదుర్కొని ఉంటారు. వాటన్నింటినీ అధిగమించి ఈ స్థాయికి రావడం అభినందనీయం. మనలో ఉన్న కసి, పట్టుదలే మనల్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాయి" అని అన్నారు.

"మీలాంటి వారిని ప్రోత్సహిస్తే సమాజంలో కూడా గొప్ప మార్పు వస్తుంది. ఈ కార్యక్రమాన్ని నేను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తాను. మా కుటుంబంలో కూడా ఒకరు మాట తడబాటుతో ఇబ్బంది పడ్డారు. ఎంతోమంది ఎగతాళి చేశారు. దేవుడు ప్రతి కుటుంబానికి ఒక పరీక్ష పెడతాడు, దానిని జయించే శక్తిని కూడా ఇస్తాడు. ఆ శక్తి మీ అందరిలో ఉంది. ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించండి. సమాజం మిమ్మల్ని గౌరవించేలా, సొంత పిల్లల్లా చూసుకునేలా మీరు ఎదగాలి" అని లోకేశ్ పేర్కొన్నారు.ప్రతి ఏడాది ఇలాంటి ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. "ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు గారు చెప్పినట్టు 'అమ్మకు చెప్పలేని పని చేయవద్దు' అనే మాటను జీవితాంతం గుర్తుంచుకోండి. నా జీవితంలో కూడా ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు ఎంతో సాయం చేశారు. అదేవిధంగా మీరు కూడా సమాజానికి తిరిగి సేవ చేయాలి. కనీసం 10 మందికి సాయపడాలి. మిమ్మల్ని చిన్నచూపు చూడాలంటే భయపడేలా మీ కృషితో, పట్టుదలతో సమాజానికి ఆదర్శంగా నిలవాలి" అని మంత్రి ఉద్బోధించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్య, దివ్యాంగుల ప్రోత్సాహం, అభ్యసన ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులను అభినందించి, వారితో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.

# మోదీకి ట్రంప్ ఫోన్...

## 40 నిమిషాల పాటు సంభాషణ

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దాదాపు 40 నిమిషాల పాటు ఫోన్‌లో సంభాషించు కున్నారు. ఈ సంవత్సరం వీరిద్దరు ఫోన్‌లో మాట్లాడుకోవడం ఇది మూడోసారి. పశ్చిమాసియాలో ఫిబ్రవరి 28న ఉద్రిక్తతలు ప్రారంభమైనప్పటి నుంచి వారిద్దరు మాట్లాడుకోవడం ఇది రెండోసారి. తాజాగా, తనకు ట్రంప్ నుంచి ఫోన్ కాల్ వచ్చిందని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు.

మిత్రుడు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి తనకు ఫోన్ కాల్ వచ్చిందని పేర్కొన్నారు. వివిధ రంగాలలో అమెరికా, భారత్ ద్వైపాక్షిక సహకారం సాధించిన గణనీయమైన పురోగతిని సమీక్షించినట్లు తెలిపారు. అన్ని రంగాల్లో ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. పశ్చిమాసియాలోని పరిస్థితులపై కూడా తమ మధ్య చర్చ జరిగిందని వెల్లడించారు. హర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచడం, స్వేచ్ఛగా, సురక్షితంగా నిర్వహించడం ఎంత అవసరమో నొక్కి చెప్పామని మోదీ పేర్కొన్నారు.కాగా, అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలం కావడం, పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు మరింత తీవ్రమైన నేపథ్యంలో వీరిద్దరు మాట్లాడుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## బీహార్ నూతన ముఖ్యమంత్రిగా సామ్రాట్ చౌదరి

బీహార్ తదుపరి ముఖ్యమంత్రిగా బీజేపీ నాయకుడు సామ్రాట్ చౌదరి నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బీజేపీ శాసనసభా పక్షం సామ్రాట్ చౌదరిని తమ పార్టీ నేతగా ఎన్నుకుంది. దీనితో ఆయన రేపు ప్రమాణం చేయనున్నారు. మధ్యప్రదేశ్ మాజీ సీఎం, కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ ఎన్నిక కోసం పరిశీలకుడిగా వచ్చారు.

1990లో ఆర్జేడీలో సామ్రాట్ చౌదరి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1999లో వ్యవసాయ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత ఆయన జేడీయూలో చేరారు. అనంతరం ఆయన బీజేపీలో చేరగా, కొన్నాళ్లకే 2018లో బీహార్ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 2023 మార్చిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అయ్యారు. ఇప్పుడు బీహార్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన మొదటి బీజేపీ నేతగా ఆయన నిలవనున్నారు. ఆయన కుష్వాహా వర్గానికి చెందిన నాయకుడు. బీహార్‌లో యాదవుల తర్వాత కుష్వాహాల ప్రాబల్యం ఎక్కువగా ఉంటుంది. బీహార్‌లో ఇప్పటి వరకు ఈ వర్గానికి చెందిన నాయకుడికి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం రాలేదు. సామ్రాట్ చౌదరిని పెద్ద నాయకుడిగా చేస్తానని బీహార్ ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ క్రమంలో తొలుత ఉపముఖ్యమంత్రిగా చేశారు. రేపు సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## తెలంగాణలో మండుతున్న ఎండలు...

## పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

- మొదటి పేజి తరువాయి

తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్, నిర్మల్, కరీంనగర్, వనపర్తి, కొమురంభీమ్ తదితర జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో బుధవారం వడగాలులు వీచే అవకాశం ఉంది. రేపు, ఎల్లుండి ఉత్తర, దక్షిణ తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఎండ తీవ్రత 41 నుంచి 44 డిగ్రీల వరకు ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈరోజు ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, రేపు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. గురువారం నుంచి ఎండల తీవ్రత మరింత ఎక్కువ కానున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

## ఛత్తీస్‌గఢ్‌లోని పవర్ ప్లాంట్‌లో పేలుడు... 9 మంది మృతి

- మొదటి పేజి తరువాయి

ట్యూబ్‌లో పేలుడు సంభవించడంతో 9 మంది మృతి చెందగా, 30 మందికి పైగా గాయబడినట్లు పోలీసులు తెలిపారు. మరికొందరు కార్మికులు లోపల చిక్కుకుపోయి ఉంటారని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.ఈరోజు కార్మికులు పని చేస్తున్న సమయంలో బాయిలర్‌లో వైఫల్యం తలెత్తడంతో ఒక్కసారిగా పేలుడు సంభవించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటనలో పలువురు మృతి చెందారు.దీనితో వెంటనే కార్మికులు ప్లాంట్ నుంచి బయటకు పరుగెత్తే ప్రయత్నం చేయడంతో తొక్కిసలాట జరిగినట్లు చెప్పారు. దీనితో మరికొందరు గాయాలపాలయ్యారని వెల్లడించారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించింది.

# అమరావతి కాదు.. ప్రజలు 'చంద్రావతి' అని పిలుస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

చేస్తూ తిరుపతిని రాజధానిగా చేయాలని ప్రతిపాదించారు. అమరావతిని రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రజలు ఇష్టపడటం లేదని ఆయన పేర్కొన్నారు. ప్రజలు దానిని "చంద్రావతి" అని పిలుస్తున్నారని ఎద్దేవా చేశారు. తిరుపతిని రాజధానిగా చేస్తే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలు ఆమోదిస్తారని అభిప్రాయపడ్డారు. డిజిటల్ యుగంలో పాలన సాగుతున్నప్పుడు లక్ష ఎకరాల రాజధాని ఎందుకని ప్రశ్నించారు. కేవలం వెయ్యి ఎకరాల్లో ప్రభుత్వ భవనాలు నిర్మిస్తే సరిపోతుందని, భారీ ప్రాజెక్టుల వల్ల రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతుందని హెచ్చరించారు.ఇక, నియోజకవర్గాల పునర్విభజన వల్ల ఉత్తర, దక్షిణ భారత రాష్ట్రాల మధ్య ప్రాతినిధ్యంలో తీవ్ర అసమానతలు ఏర్పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తరాదికి 600 సీట్లు వస్తే, దక్షిణాదికి కేవలం 200 సీట్లు వచ్చే ప్రమాదం ఉందని, ఇది దేశ విభజన భావజాలానికి దారితీయవచ్చని హెచ్చరించారు. మహిళా రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని, కానీ డీలిమిటేషన్ విషయంలో కేంద్ర ప్రభుత్వం తొందరపడకూడదని సూచించారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వండి

- మొదటి పేజి తరువాయి

పార్టీల అధ్యక్షులకు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు మంగళవారం లేఖ రాశారు. రాబోయే 2029 ఎన్నికల నుంచే ఈ రిజర్వేషన్లు అమల్లోకి తీసుకురావాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షను అందరూ కలిసికట్టుగా బలపరచాలని తన లేఖలో చంద్రబాబు గట్టిగా విజ్ఞప్తి చేశారు.

ఈ నెల 16న పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును ప్రవేశపెట్టడం భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక చారిత్రక మైలురాయిగా నిలిచిపోతుందని చంద్రబాబు తన లేఖలో అభిప్రాయపడ్డారు. "మహిళా రిజర్వేషన్ బిల్లుపై విస్తృతంగా చర్చలు జరిగాయి. త్వరితగతిన ఈ చారిత్రక చట్టం అమల్లోకి రావాలన్న ఏకాభిప్రాయం కూడా నాడు వ్యక్తమైంది. ఇందులో భాగంగా 2029లో జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నుంచే మహిళా రిజర్వేషన్లు అమలు కావాలన్న ప్రధాని నరేంద్ర మోదీ గారి ఆకాంక్షకు మనందరం మద్దతు పలుకుదాం" అని ఆయన కోరారు.

ఈ అంశం రాజకీయాలకు అతీతమైనదని, దేశ గౌరవానికి సంబంధించిన విషయమని చంద్రబాబు స్పష్టం చేశారు. "మహిళా రిజర్వేషన్ పై అంతా ఒకే స్వరం వినిపించాలని ఆడబిడ్డల తరుపున బాధ్యతతో ఈ లేఖ రాస్తున్నాను. మన ఇంటి ఆడబిడ్డలను, మన దేశ మహిళలను గౌరవించుకునే ఈ అవకాశాన్ని మనందరం అదృష్టంగా భావిద్దాం. ఈ పవిత్ర ఘట్టంలో భాగస్వామి అయ్యే సందర్భాన్ని ఎవరూ వదులుకోవద్దు" అని ఆయన హితవు పలికారు. ప్రతీ పార్టీ, ప్రతీ ఎంపీ ఈ చారిత్రాత్మక నిర్ణయంలో తమదైన ముద్ర వేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు.ప్రభుత్వంలో, పరిపాలనలో, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమవుతుందని తాను బలంగా విశ్వసిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. 'నారీ శక్తి వందన్ అధినియమ్' కేవలం మహిళా సాధికారతకే కాకుండా, యావత్ దేశ ఉన్నతికి దోహదపడుతుందని పేర్కొన్నారు. భరతమాతను పూజించే మన దేశంలో, నారీ శక్తికి వందనం పలికే ఈ గొప్ప క్షణాలకు 140 కోట్ల మంది భారతీయులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని చేకూర్చడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రధాని మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని సమష్టిగా బలపరచాలని చంద్రబాబు తన లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

# నన్ను నమ్మండి... ఇవి మోసపూరితమైనవి కావు

- మొదటి పేజి తరువాయి


రూపంలో విడుదల చేస్తామని వెల్లడించారు. అయితే, అంతకంటే ముందే ప్రజల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో కొన్ని "ప్రాధాన్యత హామీలను" ఆయన ప్రజల ముందుంచారు.ముఖ్యంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న చేనేత రంగానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చిన విజయ్, ఈ రంగానికి పలు కీలక హామీలు ప్రకటించారు.

చేనేత కార్మికులు తమ ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లలో నేరుగా విక్రయించుకునేందుకు ప్రత్యేకంగా ఒక ఈ-కామర్స్ బ్రాండ్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. చేనేత మగ్గాలు లేదా పవర్‌లూమ్‌లు ఉన్న ప్రతి కుటుంబానికి, పెరుగుతున్న ముడిసరుకుల ధరలు, విద్యుత్ సవాళ్లను అధిగమించేందుకు ఏటా రూ. 30,000 ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. చేనేత యూనిట్లకు 500 యూనిట్ల వరకు, పవర్‌లూమ్‌లకు 1,500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తామన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు నూలు, రంగులపై 50 శాతం సబ్సిడీ ఇస్తామని ప్రకటించారు. ప్రతి చేనేత కార్మికుడికి రూ. 10 లక్షల జీవిత బీమా కవరేజీ కల్పిస్తామన్నారు. చేనేత కార్మికుల నెలవారీ పింఛనును రూ. 3,000కు పెంచుతామని హామీ ఇచ్చారు.చిన్న పరిశ్రమలపై విద్యుత్ టారిఫ్‌ల భారాన్ని కూడా తగ్గిస్తామని విజయ్ హామీ ఇచ్చారు. ఎంఎస్‌ఎంఈల కోసం పీక్-అవర్ విద్యుత్ ఛార్జీలను తాత్కాలికంగా నిలిపివేస్తామని, టెక్స్‌టైల్ రంగ పునరుద్ధరణకు మద్దతుగా ఐదేళ్లపాటు 100% విద్యుత్ పన్ను మినహాయింపు ఇస్తామని ప్రకటించారు.వ్యవసాయ రంగంపై దృష్టి సారిస్తూ, ఐదెకరాల లోపు భూమి ఉన్న రైతులకు పూర్తిస్థాయిలో వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తామని విజయ్ హామీ ఇచ్చారు. అంతకంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు 50 శాతం రుణమాఫీ వర్తిస్తుందని తెలిపారు. వరి సేకరణ ధరను క్వింటాల్‌కు రూ. 3,500కు, చెరకు ధరను టన్నుకు రూ. 4,500కు పెంచుతామన్నారు. ప్రతి రైతు కుటుంబానికి ఏటా రూ. 10,000 ఆర్థిక సాయం అందిస్తామని కూడా వాగ్దానం చేశారు.

పరిపాలనాపరమైన హామీలను కూడా విజయ్ ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగుల కోసం పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఐదేళ్లకు పైగా సర్వీసులో ఉన్న తాత్కాలిక సిబ్బందిని పర్మినెంట్ చేస్తామన్నారు. పోలీసు శాఖలో ప్రమోషన్లలో అవినీతిని నిర్మూలించి, పారదర్శక బదిలీలు చేపడతామని స్పష్టం చేశారు. పోలీసు సిబ్బందికి జీతాల పెంపు, సంక్షేమ ఆసుపత్రులు, మహిళా అధికారులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు.తన హామీలన్నీ నిజాయతీతో కూడినవని, మోసపూరితమైనవి కావని ప్రజలు తనను నమ్మాలని విజయ్ కోరారు. తమిళనాడు రాజకీయాల్లో ఒక "విజిల్ విప్లవం" తీసుకురావడానికి తనకు మద్దతివ్వాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# గొల్లగూడెంలో వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహణ

**పెన్ పవర్ ఉంగుటూరు:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గొల్లగూడెం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వాలీబాల్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో పలుగ్రామాల జట్లు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ కనబర్చాయి. ఈ టోర్నమెంట్‌లో ఫస్ట్ ప్రైజ్ రూ.10,000ను గొల్లగూడెం జట్టు గెలుచుకోగా, సెకండ్ ప్రైజ్ రూ.5,000ను ఉంగుటూరు జట్టు, థర్డ్ ప్రైజ్ రూ.3,000ను నారాయణపురం జట్టు దక్కించుకున్నాయి.
విజేతలకు నగదు బహుమతులను టీడీపీ మండల అధ్యక్షుడు వేములపల్లి సుధీర్ సమకూర్చగా, చేబ్రోలు ఎస్సై సూర్య భగవాన్ ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు అందజేశారు.
ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, శారీరక ఆరోగ్యం, మానసిక



ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని, యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు.




# గంగవరంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 14:**భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు గంగవరం లో ఘనంగా జరిగాయి. యువజన కమిటీ ఆధ్వర్యంలో మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు కూటమి నాయకులు పాత బ్యాంకు వీధి నుండి వై జంక్షన్ మీదుగా పాత గంగవరం వరకు కొమ్ముడోలు నృత్యాలు బైక్ ర్యాలీ తో పాత గంగవరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణారెడ్డి ,జడ్పిటిసి బేబీ రత్నం ,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కోసూరి కాశీ విశ్వనాధ్ రెడ్డి ,మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ ,తాసిల్దార్ శ్రీనివాసరావు ,ఎంపీడీవో లక్ష్మణరావు, ఉపాధి హామీ ఎపిఓ ప్రకాష్ ,కూటమి నాయకులు సిద్దు, పావని ,సత్యనారాయణమ్మ, వెంకటేశ్వర్లు దొర, రాజేంద్రప్రసాద్, బాబురావు, చిన్నారావు, పీసా కార్యదర్శి చిన్ని బాబు తదితరులు పాల్గొన్నారు.

# సెన్సస్-2027 స్వీయ లెక్కింపు కార్యక్రమానికి సమగ్ర ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

**గంగవరం రంపచోడవరం, పెన్ పవర్ ఏప్రిల్ 14:** జిల్లాలో సెన్సస్-2027 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ సూచించారు. గురువారం ఏప్రిల్ 16 నుంచి ప్రారంభమయ్యే స్వీయ లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. భారత జనగణన చరిత్రలో తొలిసారిగా ప్రజలు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే సౌకర్యాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. ప్రజలు ప్ట్రజూం://ఒవ.ఖవఅంబం.స్త్రశీజ.ఱఅ పోర్టల్ ద్వారా ఏప్రిల్ 16 నుంచి 30 వరకు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయడానికి ఏప్రిల్ 15 నుంచి 30 వరకు 15 రోజుల అవగాహన కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించినట్లు తెలిపారు. ప్రచార కార్యక్రమంలో ప్రతి రోజూ వేర్వేరు వర్గాల వారిని లక్ష్యంగా చేసుకుని చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బంది, మహిళా సంఘాలు, విద్యాసంస్థలు, గిరిజన ప్రాంతాలు, కార్మికులు, వ్యాపార వర్గాలు, బ్యాంకులు, పోలీస్ సిబ్బంది తదితరుల ద్వారా ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా రోజుకు కనీసం 10 నుంచి 20 మంది వరకు స్వీయ నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రముఖ వ్యక్తులతో కార్యక్రమాన్ని ప్రారంభించి, మీడియా మరియు సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ పూర్తిగా స్వచ్ఛందమైనదని, ఎవరిపైనా బలవంతం చేయరాదని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పరస్పర సహకారంతో ఈ జాతీయ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ దినేష్ కుమార్ సూచించారు.




## జిల్లా పోలీస్ కార్యాలయంలో అంబేద్కర్ కు ఎస్పీ నరసింహ కిషోర్ నివాళులు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 14**
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం తూర్పు గోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి రాజ్యాంగాన్ని అందించడంతో పాటు సమానత్వం, సామాజిక న్యాయం, మానవ హక్కులు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం విశేషంగా కృషి చేసిన మహనీయుడని పేర్కొన్నారు.
తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ శ్రీమతి కీర్తి చేకూరి, నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీ రాహుల్ మీనా లతో కలిసి మున్సిపల్ కార్పొరేషన్ సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ పూలమాల వేసి నివాళులు. అర్పించారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఏ.ఆర్.) ఎల్ .చెంచి రెడ్డి , డిఎస్పి (ఎస్ బి) బి. రామకృష్ణ డి.ఎస్.పి (ఏ.ఆర్.) టి.వి.ఆర్.కె కుమార్ , ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొనారు.

## ఈనెల 16 నుంచి జనగణన -2027 ప్రజలు స్వీయ లెక్కింపు




**- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం , పెన్ పవర్ ఏప్రిల్ 14 :**తూర్పు గోదావరి జిల్లాలో జనగణన -2027 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేయాలని , జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మంగళవారం తెలియ చేశారు. ఏప్రియల్ 16 నుంచి 30 వరకు స్వీయ నమోదు లో ఆయా వర్గాల వారిని భాగస్వామ్యం చేయాలని తెలియ చేశారు. 16.నుండి ప్రారంభమయ్యే స్వీయ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కీర్తి చేకూరి ఆదేశించారు. ప్రజలు, వివిధ విభాగాలకు చెందిన వారు పోర్టల్ ద్వారా 16 ఏప్రిల్ నుండి 30 ఏప్రిల్ 2026 వరకు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం 15 రోజుల అవగాహన ప్రచార కార్యక్రమాన్ని రూపొందించినట్లు చెప్పారు. 16 న ప్రజాప్రతినిధులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు,
17 న సచివాలయ, జిల్లా, మండల కార్యాలయ సిబ్బంది,18 న ప్రముఖులు, క్రీడాకారులు, కళాకారులు,19 న మహిళా సంఘాలు, 20 ,30 ల్లో గ్రామీణ ఉపాధి కార్మికులు
21 గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది
22 పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, 23--24 ల్లో ఆంగన్‌వాడీ, ఆరోగ్య కార్యకర్తలు, గిరిజన ప్రాంతాలు, 25 న రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్, 26 వృద్ధాశ్రమాలు, జనగణన 5కే రన్,
27 న దుకాణాలు, పరిశ్రమలు,
28 న బ్యాంకులు, స్వయం సహాయక సంఘాలు రెండో దశ, 29 న పోలీస్ సిబ్బంది, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా రోజుకు కనీసం 10 నుంచి 20 మంది వరకు స్వీయ నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ప్రముఖ వ్యక్తుల ద్వారా స్వీయ లెక్కింపును ప్రారంభించి, మీడియా, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ పూర్తిగా స్వచ్ఛందమైనదని, ఎవరిపైనా బలవంతం చేయరాదని స్పష్టం చేశారు.
జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో ఈ జాతీయ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. సెన్సస్-2027లో భాగంగా ఇంటి నుంచే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు కోవడంలో రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వెబ్సైట్లో ఓపెన్ చేసి , లాగిన్ అయ్యి సొంత వివరాలు పొందుపరచాలని సమాచారం పూర్తయిన తర్వాత ఒక ఐడి నెంబర్ వస్తుందని దాన్ని భద్రపరుచుకోవాలని ఆమె సూచించారు.


## అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన పోరాటం చిరస్మరణీయం



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 14.**తాడేపల్లిగూడెం పోలీస్ ఐర్లాండ్ వద్ద భారత రాజ్యాంగ రూపకర్త , భారతరత్న డా॥బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా తాడేపల్లిగూడెం వైస్సార్సీపీ ఇంచార్జ్ వడ్డీ రఘురామ్ నాయుడు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.
తాడేపల్లిగూడెం నియోజవర్గం 28 వర్డ్ లో భారత రాజ్యాంగ రూపకర్త , భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్135వ "జయంతి" సందర్భంగా తాడేపల్లిగూడెం వైస్సార్సీపీ ఇంచార్జ్ వడ్డీ రఘురామ్ నాయుడు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.
ఈ కార్యక్రమంలో వారితోపాటు వర్డ్ ఇన్చార్జులు మాజీ ప్రెసిడెంట్లు ఎంపీటీసీలు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు యువత భారీ ఎత్తున పాల్గొన్నారు.




# అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం



**ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి**

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 14:**భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుందని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి తెలిపారు. డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ హిమబిందు ఆధ్వర్యంలో ప్రాంగణంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సెంటర్ లైబ్రరీలో రాజ్యాంగ నిర్మాత, బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ దేశం గర్వించదగిన మహోన్నతుడు అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగ రూపశిల్పిగా, ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించినపుడే ఆయనకు మనమిచ్చే ఘన నివాళని తెలిపారు. రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా సమాజంలో అణగారినవర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని
ప్రశంసించారు. జీవితంలో ఎన్ని అవరోధాలు ఎదురైన విజయం సాదించవచ్చనడానికి అంబేద్కర్ జీవితం ఒక ఉదాహరణ అని, విద్యార్థులు ఆయన్ని ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడల్లో నడుచుకోవాలని వివరించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని
గ్రంథాలయ చైర్మన్, ఆచార్యులు డాక్టర్ కార్తికేయ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రసంసాపత్రాలను అందజేశారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీన్లు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ జీబి వీరేశ్ కుమార్, ఆచార్యులు డాక్టర్ భరణీ దరన్, డాక్టర్ నగేష్ భట్టు, డాక్టర్ వినోధ్ కుమార్ రాజా, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ శీనివాసన్, డాక్టర్ రాముడు, డాక్టర్ చేబ్రోలు శ్రీలత, డాక్టర్ తలారి రేష్మా, తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్ బుధవారం 15 ఏప్రిల్ 2026

# పార్టీ బలోపేతానికి యువత పనిచేయాలి



* జనసేన నగర పార్టీ ఇంచార్జి అత్తి సత్యనారాయణ
* 2 వార్డు దళిత యువ నాయకుడు బీరా మోహిత్ ఆధ్వర్యంలో 200 మంది యువకులు చేరిక

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 14:**రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నగరంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జనసేన నగర ఇన్చార్జి అత్తి సత్యనారాయణ పిలుపునిచ్చారు. స్తానిక 2,3 వార్డులకు చెందిన వైసిపి నాయకుడు బేరి మోహిత్ సుమారు రెండు వందల మంది అనుచరులతో కలిసి సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం జనసేన పార్టీలో చేరారు. ఈ మేరకు వారికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరిన యువతకు స్వాగతం పలుకుతూ పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేయాలన్నారు. ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం నేడు దేశంలో సామాజిక న్యాయం, పౌరుల హక్కులు నేటికి కొనసాగుతున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందని సత్యనారాయణ అన్నారు. అనంతరం యువత విజయ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బేరి మోహిత్, నర్సిపల్లి హర్ష, బోయినపల్లి సుందరయ్య, ఇమంది కన్నారావు, బూడిద గౌతమి, గంట స్వరూప, ఉదయ భాస్కర్, రాజశేఖర్, తోర్లపాటి శాలిని తదితరులు పాల్గొన్నారు.

## కోటి కేశవరం గ్రామంలో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు..

* మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, భారతీయ జనతా పార్టీ నాయకులు ఏపీ ఆర్ చౌదరి ఘన నివాళి..





**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రిల్ 14:** కోటికేశవరం గ్రామంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, భారతీయ జనతా పార్టీ నాయకులు ఏపీ ఆర్ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాజా మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగిన మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని రాజా పేర్కొన్నారు. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రాజా భారీ కేక్ ను కట్ చేశారు.ఆయన విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్ర మంలోను పాల్గొని వడ్డించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా వ్యవసాయ శాఖ నెంబర్ కంటే వినయ్ తేజ, నక్క రాంబాబు, కర్రీ నాగేశ్వరరావు, కామేష్, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు అడపా సుధీర్ కుమార్, ఏపీ ఆర్ చౌదరి,అంబేద్కర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ం

## భారత ప్రజలకి బి ఆర్ అంబేద్కర్ ఆరాధ్యులు



ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ నివాళి

**రాజమహేంద్రవరం పెన్ పవర్, ఏప్రిల్ 14:**

భారత ప్రజల ఆరాధ్యుడిగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిలుస్తారని ప్రపంచంలో ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం నిలవడానికి అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే" అని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు.

రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా గోకవరం బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ వంటి విలువలను దేశ ప్రజలకు అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సుమారు 2000 బైక్‌లతో దేవీచౌక్, కంబాల చెరువు మీదుగా భారీ ర్యాలీగా క్వారీ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, దళిత నాయకులతో కలిసి నివాళులర్పించారు. స్థానిక రెల్లిపేటలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహంతో పాటు, రెల్లి జాతి ముద్దుబిడ్డ, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడు జోగేంద్రనాథ్ మండల్ రెల్లి విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆవిష్కరించారు. మంగళగిరిలో ఫైనల్ ఎంబీబీఎస్ చదువుతున్న 15వ డివిజన్‌కు చెందిన పార్టీ సీనియర్ కార్యకర్త ముత్యాల రాజారాం వారి కుమారిడి చదువు నిమిత్తం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవానీ ఛారిబుల్ ట్రస్టు తరపున రూ. 15,000 ఆర్థిక సహాయం అందించారు.

కూటమి ప్రభుత్వం మరణించిన లేదా రిటైర్ అయిన 67 మంది కార్మికుల స్థానాల్లో కొత్తగా కార్మికులను నియమించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్ కుమార్, టీడీపీ , నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు చాపల చిన్నరాజు, నాయకులు రాచపల్లి ప్రసాద్, మొకమాటి సత్యనారాయణ, తురకల నిర్మల, కప్పల వెలుగు కుమారి, నీలాపు వెంకటేశ్వరరావు, దుత్తరపు గంగాధర్, బేసరి చిన్ని, బొర్రా చిన్ని, ఈతలపాటి , రాయి అప్పన్నబాబు, కానేటి ప్రభుదాసు, కానేటి , అజ్జరపు రమేష్, మోతా నాగలక్ష్మి, మోతా పండు, బూరా రమణ, బూరా కల్పన, దళిత సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ కార్యాలయంలో డా బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 14:** స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం భారత రత్న డా బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, కమిషనర్ రాహుల్ మీనా తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహోన్నతమైన రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజలకు దశ దిశ నిర్దేశించిన బాబా సాహెబ్ అంబేద్కర్ చిరస్మరణీయులని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆన్నారు. డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలోని మహనీయుని విగ్రహానికి కమిషనర్ రాహుల్ మీనాతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 1944 లో డా.బిఆర్ అంబేద్కర్ రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన్ ను సందర్శించారని గుర్తుచేశారు. నగరపాలక చరిత్రలో బిఆర్ అంబేద్కర్ ఉండటం నగర ప్రజలకు దక్కిన గొప్ప అదృష్టమని ఆన్నారు . 1947 లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని సంతోషపడుతున్న సమయంలో దేశానికి సామాజిక, ఆర్థిక స్వాతంత్ర్యం కూడా ముఖ్యమని భావించి అడుగులు వేసిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ప్రతి ఒక్కరికి హక్కులను కల్పన, సమాజ అభివృద్ధి కొరకు ఆయన మేధాశక్తితో రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. విద్య వల్లనే సామాజిక న్యాయాన్ని ప్రజలకు అందించవచ్చని బలంగా నమ్మి స్త్రీ విద్యకు విశేషంగా కృషి చేశారన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రజలు కంకణబద్ధులు కావాలని, అందరూ సమానమనే భావన ప్రతిఒక్కరిలోనూ కలగాలని పిలుపునిచ్చారు.కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ, భారతరత్న డా.బిఆర్ అంబేద్కర్ సామాజికవేత్తే కాకుండా ఆర్థికవేత్తగా, న్యాయనిపుణుడిగా దేశానికి విశిష్ట సేవలందించారన్నారు. కుల, మత, లింగ, ప్రాంత, భాష వివక్ష లేకుండా దేశ పౌరులకీ రాజ్యాంగం లో సమాన హక్కులు కల్పించారన్నారు. ప్రభుత్వం అందిసున్న పాలన, పేదలకు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు డా. బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన విలువలు, సూత్రాలే ముఖ్య కారణమన్నారు. మహనీయుని మార్గదర్శకాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఆర్ శివ రాముడు, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, డిప్యూటీ డైరక్టర్(అమృత్) రామారావు, సిటీ ప్లానర్ జి.వి.ఎస్.ఎన్.మూర్తి, డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు, మేనేజర్ అబ్దుల్ మలిక్, రెవిన్యూ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు, ఈఈ మదర్సా అలీ, అకౌంటెంట్ నాగమణి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 14:**భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన అత్యంత ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అధికారులు నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ దేశానికి, సమాజానికి అందించిన అమూల్య సేవలను అధికారులు స్మరించుకున్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. బొమ్మూరు గిరిజన సంక్షేమ వసతి గృహం విద్యార్థినులు దేశభక్తి గీతాలాపన, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతా రామమూర్తి, కె.ఆర్.ఆర్.సి ఎస్‌డీసీ కె. భాస్కర్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.ఎన్. జ్యోతి, కలెక్టరేట్ ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ కార్యాలయం లో భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుక



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 14:**భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా తూర్పుగోదావరి భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు తగరం సురేష్ బాబు ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు. పిక్కినాగేంద్ర మాట్లాడుతూ

చరిత్రపై చెరగని ముద్ర వేసుకున్న మహనీయుడు,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అన్నారు. భారత రాజ్యాంగ రూపశిల్పి అన్నారు. ప్రజాస్వామ్యనికి రాజ్యాంగంతో ప్రాణం పోసిన మహనీయుడు అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆయన అందించిన ఆదర్శ మార్గంలో పయనిస్తూ ఉన్నత విలువలతో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి, బీజేపీ సీనియర్ నాయకులు ఉన్ని కృష్ణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సీపల్లి హారిక,గుర్రాల వెంకట్రావు,నాగ రాజు. వీర వీరాంజనేయులు , రవిశంకర్, కందికొండ రమేష్, తుమ్మగుంట రవణమ్మ ,పై బోయిన సురేంద్ర, తంగెళ్ల శ్రీనివాస్, పడాల నాగరాజు, సత్యనారాయణ ,కొల్లా శీను బి.వి.రామారావు, మీనాక్షి, రవణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణం లో ఆదిత్య ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల స్వచ్ఛభారత్

**రాజమహేంద్రవరం పెన్ పవర్, ఏప్రిల్ 14**

స్థానిక ఆదిత్య విద్యాసంస్థల ఎన్.ఎస్.ఎస్, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు భారతరత్న డాక్టర్ డా. బి. ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి ని పురస్కరించుకుని మంగళవారం ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణంలో ఆదిత్య ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి , డాక్టర్ జి వి ఎస్ నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణంలో ప్లాస్టిక్ ను ఏరివేసి వ్యర్థ పదార్థాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ కి చెందిన సుధాకర్ పట్నాయక్, రాజు ఆధ్వర్యంలో అనంతరం అంబేద్కర్ జయంతి ని ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ సరోజ చిత్రపటానికి పూల మాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జి .వి . ఎస్ . నాగేశ్వర రావు, డాక్టర్ బి హెచ్ .వి .రమా దేవి,పోలుకొండ సాయి,బి.విమల , అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కిరణ్ కుమార్, ఆర్టీసీ కాంప్లెక్స్ సిబ్బంది కె.వరహాలు, ఎ..వెంకటేశ్వ రరావు, సీనియర్ ఎన్.ఎస్ ఎస్ లీడర్స్ సుమ,జాహ్నవి, సమీర, షణ్ముఖ పృధ్వీరాజ్, పోసి రావు, మనోజ్




తేజ,మేఘన సంజయ్, హర్షిత్ అబ్దుల్ రఫ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ లక్ష్మీ సరోజ జెండా ఊపి అంబేద్కర్ ర్యాలీని ప్రారంభించారు. పలు నినాదాలు చేసి ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి షెల్టన్ మీదుగా , ఆదిత్య డిగ్రీ కళాశాల వరకూ ర్యాలీని జరిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి,జయంతి నిర్వహించారు. అణగారిన వర్గాల హక్కుల పరిరక్షకుడుగా, విద్యావేత్తగా, ప్రిన్సిపాల్ లక్ష్మీ సరోజ, డాక్టర్ జి వి ఎస్ నాగేశ్వరరావు, కాంపిటేటివ్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి,డాక్టర్ బి హెచ్ వి.రమాదేవి వారి వ్యక్తిత్వాన్ని, దేశానికి చేసిన సేవలను ప్రశంసించారు. పోలుకొండ సాయి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

## ఘనంగా డాక్టర్,అంబేద్కర్,135వ.జయంతి వేడుకలు



**వి.ఆర్.పురం పెన్.పవర్.ఏప్రిల్.14:**మండలంలోని రేఖపల్లి,డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్, విగ్రహంవద్ద మంగళవారం వై.సి.పి.మండల కమిటీ నాయకులు ఆధ్వర్యంలోఘనంగా డాక్టర్,బి.ఆర్.అం బేద్కర్,135వ.జయంతి వేడుకలనుజరుపుకోవడం జరిగింది.వై.సి.పి.మండలనాయకులు డాక్టర్,బి.ఆర్. అంబేద్కర్,విగ్రహానికి,పాలాభిషేకంచేశారు. ఈసందర్భంగావై.సి.పి.పార్టీ ఎస్.సి.సెల్,రాష్ట్రనాయకులు మాచర్లగంగ య్య,వై.సి.పి.పార్టీ మండల కన్వీనర్,మాదిరెడ్డి సత్తిబా బు,ఆర్.టి.ఐ.విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్య నారాయణ,మాట్లాడుతూ డాక్టర్,బి.ఆర్. అంబేద్కర్, భారత రాజ్యాంగ నిర్మాత,రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరు డికి సమాన హక్కులు కల్పిస్తూ,సమానత్వం,సామాజిక న్యాయం,విద్య ప్రాధాన్యతపైచేసిన కృషి,ప్రతి ఒక్కరికీ ఆదర్శంకావాలని,యువత డాక్టర్,బి.ఆర్. అంబేద్కర్, బాటలో నడిచి సమాజఅభివృద్ధికి కృషి చేయాలని,పిలు పునిచ్చారు.సామాజిక సమానత్వం, విద్యావిస్తరణ,దళి తుల సాధికారత కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మర ణీయమని,కొనియాడారు.వై.సి.పి.హయాంలో రాష్ట్ర ము ఖ్యమంత్రిగా వై.యస్.జగన్మోహన్ రెడ్డి,ఉన్నప్పుడు అంబే ద్కర్,ఆశయాలు అనుగుణంగా ఎస్.సి.ఎస్.టీ.బీసీ,మై నార్టీ బడుగు బలహీనవర్గాల ప్రజల శ్రేయస్సు కొరకు, రాష్ట్రంలో సుపరిపాలన అందించి,సామాజిక న్యాయం చేసిన గొప్ప నాయకుడు వై.యస్.జగన్మోహన్ రెడ్డి,అం టూ కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతి నిధి చిక్కాలబాలకృష్ణ,చిన్నమట్టపల్లి,సర్పంచ్ పిట్టా రామా రావు,నియోజకవర్గం గ్రీవెన్స్ అధ్యక్షులు ముత్యాల ముర ళీ,వైస్ మండల ప్రెసిడెంట్,బంధంరాజు,ఎస్.సి.సెల్,మండ ల అధ్యక్షులు మాచర్ల రిషి,రైతుసంఘం మండల అధ్య క్షులు గూటాల ముత్యాలరావు,ఎస్.సి.సెల్,నాయకులు చీమల కాంతారావు,మండల కమిటి నాయకులు మోడెం నరేష్,రాజుపేట ఉప సర్పంచ్ ముం జుపు రాము,సోడి చిరంజీవి,మాచర్ల వెంగలరావు,చీమల వెంకటేశ్వర్లు,రేఖ పల్లి,అంబేద్కర్ కాలనీ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ భారతదేశానికి ఆదర్శనీయుడు...





**అడ్డతీగల, పెన్ పవర్, ఏప్రియల్ 14:**అడ్డతీగల లో135 వ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. అంబేద్కర్అందరికీ ఆదర్శనీయుడని, ఆయన సూచించిన మార్గం దర్శకాలు చిరస్మరణీయమని పలువురు కొనియాడారు. మంగళవారం అడ్డతీగలలో ఆయన విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఈ .స్వప్న కుమారి మాట్లాడుతూ రాజ్యాంగ శిల్పి, రాజకీయ నేత, న్యాయవాది, సంఘసంస్కర్త, ఆర్థిక శాస్త్రవేత్త అయిన అంబేద్కర్ మహిళలకు రాజ్యాంగంలో అనేక హక్కులు కల్పించే దిశా గా మార్గ నిర్దేశం చేసారన్నారు. అంబేద్కర్ ఆశయసాధనకు అందరు కృషి చేయాలని స్వప్న కుమారి కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా. తెదేపా యూత్ వైస్ ప్రెసిడెంట్ బీరా. బాలయోగి మాట్లాడుతూ ,అంబేద్కర్ బడుగు బలహీనవర్గాలకు రాజ్యాంగంలో పెద్దపీట వేశారన్నారు. ప్రజలందరికీ సమ న్యాయం చెయ్యాలన్న ఉద్దేశంతో రాజ్యాంగం రచించారన్నారు. సంఘసంస్కర్తగా ఆయన సమాజంలో అనేక కార్యక్రమాలు చేపట్టారు అన్నారు. అడ్డతీగల అనూప్ కాలేజీలో కరస్పాండెంట్ చీకట్ల. ఆశీర్వాదం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, అనంతరం ఆశీర్వాదం మాట్లాడుతూ, అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత ని బడుగు బలహీన వర్గాలకు ఆయన మార్గదర్శి అని అలాగే ఆయన కులమతాలకు అతీతంగా అందించిన సేవలను ఆశీర్వాదం కొనియాడారు . స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఏ.వి. వి కుమార్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ సేవలను కొనియాడారు. మండలంలో ప్రతి పంచాయతీ కార్యాలయాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించాలని ఎంపీడీవోఅధికారులను ఆదేశించారు.

## నూతన డీఎస్పీ లను అభినందించిన జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్



**రాజమహేంద్రవరం పెన్ పవర్, ఏప్రిల్ 14** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ని సౌత్ జోన్ డి.ఎస్.పి ఏ.శివప్రియ, నార్త్ జోన్ డి.ఎస్.పి .హెచ్. జీవన లు జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఇద్దరు డిఎస్పి లను అభినందించి, అప్పగించిన బాధ్యతలను సమర్ధవం తంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంలో నిబద్ధతతో పనిచేయాలని ఆదేశించారు

# ఆధునిక సమాజ నిర్మాత అంబేద్కర్ :ఎమ్మెల్యే బొలిశెట్టి.

## అంబేద్కర్ కమ్యూనిటీ హాల్కు లక్ష విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే.



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 14:**కుల మతాలకు అతీతంగా, ప్రతి మనిషి అభివృద్ధి చెందే విధంగా, ఒక ఆధునిక, అభ్యుదయ సమాజ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం, పెంటపాడు మండలం, పెంటపాడు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ సమాజాన్ని మూఢనమ్మకాల నుంచి, కుల వివక్షల నుంచి అభ్యుదయ మార్గంలో నడిపించిన మహా మనిషి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. దళితులకు ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని ప్రగతి మార్గంలో పయనించాలని సూచించారు. అంబేద్కర్ ఇచ్చిన సదావకాశాన్ని దుర్వినియోగం చేయకుండా దళితులంతా అభ్యుదయం సాధించాలని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో దళితులకు తీరని అన్యాయం చేశారని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కూడా దుర్వినియోగం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో, ప్రధాని మోడీ సహకారంతో రాష్ట్రాన్ని ప్రగతి మార్గంలో నడిపిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా దళితుల కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. పెంటపాడు సర్పంచ్ తాడేపల్లి సూర్య కళ గ్రామాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అభినందించారు. ఆమె కుమారుడు డాక్టర్ వంశీ ధన సంపాదన మీదే దృష్టి పెట్టకుండా సమాజ సేవకు ముందుకు రావడం సంతోషకరమన్నారు. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ కు లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. చిత్తశుద్ధితో పనిచేసే కూటమి ప్రభుత్వాన్ని దళితులు, బీసీలు అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు బలపరచాలని, అప్పుడే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. అంబేద్కర్ విగ్రహ నిర్మాత డాక్టర్ వంశీ మాట్లాడుతూ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాటల మనిషి కాదని, చేతల మనిషని అన్నారు.అంబేద్కర్ విగ్రహ నిర్మాణం ఎమ్మెల్యే సహకారం వల్లే పూర్తి చేయగలిగామని అన్నారు. నిజాయితీపరుడు,కార్యదక్షుడు అయిన ఎమ్మెల్యే బొలిశెట్టి కి,ఆయన చేసే అభివృద్ధి కార్యక్రమాలకు అండగా నిలుస్తామని డాక్టర్ వంశీ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సునీల్ కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ గంట పద్మశ్రీ ప్రసాద్, భారతీయ జనతా పార్టీ కన్వీనర్ ఈతకోట తాతాజీ, బొలిశెట్టి రాజేష్, తోట రాజా, ఎంపీపీ కట్టిపోయిన వెంకటలక్ష్మి ప్రసాద్,పుల్లా బాబి, చాపల రమేష్, కసిరెడ్డి మధులత, కొవ్వూరి లక్ష్మారెడ్డి, దాసరి అప్పన్న, కొనగల హరినాథ్, దాసరి శ్రీనివాస్, పైబోయిన వెంకటరామయ్య, మద్దాల మణికుమార్, నీలపాల దినేష్ యాదవ్, అడబాల మురళి, బేతినగిరి, పాతూరి రాంప్రసాద్ చౌదరి, మలపాక చిట్టి,కూటమి నాయకులు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.



మాజీ మంత్రి వనిత.

**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 14.**ప్రపంచ దేశాలు చేత కొనియాడ బడుతున్న మహోన్నతమైన వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర మాజీ మంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గోపాలపురం నియోజకవర్గం ఇంచార్జ్ తానేటి వనిత అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో అంబేద్కర్ అభిమానులు, అంబేద్కర్ సేవా సంఘం సభ్యులు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక పెద్ద గూడెంలో జరిగిన ఈ వేడుకలకు వనిత హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప విద్యావేత్త అన్నారు. ఆనాటి సమాజంలో పరిస్థితులు దళితులకు వ్యతిరేకంగా ఉండేవన్నారు. అటువంటి పరిస్థితులను ఎదుర్కొని అంబేద్కర్ ఎంతో కష్టపడి చదివి భారత రాజ్యాంగ నిర్మాత అయ్యారన్నారు. అటువంటి వ్యక్తిని యువత ఆదర్శంగా తీసుకుని చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఆమె వెంట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగ శ్రీరామమూర్తి, నాయకులు కూసం రామ్మోహన్ రెడ్డి, సాలి వేణు, ముల్లంగి శ్యామసుందర్ రెడ్డి, సలీం అంబేద్కర్ యువజన సేవా సంఘం సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన స్థానిక ఎస్సై సుబ్రమణ్యం మాట్లాడుతూ అంబేద్కర్ అందరూ వాడని కేవలం కొద్ది మందికి మాత్రమే చెందిన వాడు కాదని తెలిపారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజా సంక్షేమం కోసం పోరాడిన గొప్ప మహానుభావుడన్నారు. అలాగే పెద్దగూడెంలో ఎస్సీ హాస్టల్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పలువురు టిడిపి ప్రముఖులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

## భారతీయుల ఆశాజ్యోతి అంబేద్కర్. -ఇంచార్జ్ సువర్ణ రాజు.



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 14.** యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని విద్యలో రాణించాలని జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డి గర్ల సువర్ణ రాజు పేర్కొన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. దేవరపల్లి, నల్లజర్ల మండలాల్లోని పలు గ్రామాలలో జరిగిన ఈ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా సువర్ణ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రెండు గొప్ప ఆయుధాలను ప్రజలకు అందించారన్నారు. దళితులు చదువు ద్వారా మాత్రమే అభివృద్ధి చెందుతారని భావించి ప్రతి ఒక్కరు చదువుకోవాలని అంబేద్కర్ అప్పట్లోనే నినాదాలు చేశారన్నారు. అలాగే ఓటు తిరుగు లేని ఆయుధమని దాని ద్వారా సమాజంలోని ఉత్తమ పౌరులను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకొని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారన్నారు. యువత అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకుని చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. అంబేద్కర్ గొప్ప మానవతావాది అని ఎన్నో సంఘ సంస్కరణ కార్యక్రమాలను చేపట్టారని కొనియాడారు. అటువంటి వ్యక్తికి సంబంధించిన జయంతి వేడుకల్లో పాల్గొనడం ఆనందాన్ని ఇస్తుందన్నారు. ప్రస్తుత సమాజంలో దళితులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు అంటే దానికి ప్రధాన కారణం అంబేద్కర్ చేసిన ఉద్యమాలు, పోరాటాలు అని సువర్ణ రాజు గుర్తు చేశారు.

# అగ్నిమాపక వారోత్సవాలు ఘనం గా ప్రారంభం





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 14.**ఏప్రిల్ 14 నుండి ఏప్రిల్ 20 వరకు జరుగు అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా తాడేపల్లిగూడెం అగ్నిమాపక కేందమునకు మొదటి రోజున ముఖ్య అతిథిగా డిఎస్పీ డి .విశ్వనాథ్ , తాడేపల్లిగూడెం డివిజన్ మరియు తాడేపల్లిగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ బి.ఆదిప్రసాద్ ఫైర్ డిపార్టుమెంటు కమమ్రేషన్ పరేడ్ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందరూ అగ్నిప్రమాదములలో అసువులు బాసిన సిబ్బంది కొరకు 2 నిమిషములు పాటు మౌనం పాటించడమైనది. ఈ కార్యక్రమంలో జ్యోతి ఎడ్యుకేషనల్ సొసైటీ, తాడేపల్లిగూడెం కాలేజి సిబ్బంది మరియు నర్సింగు విద్యార్థులు, ప్రజలు మరియు సిబ్బంది యొక్క కుటుంబ సభ్యులు పాల్గొనగా అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించడమైనది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఎస్పీ మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాల యొక్క ముఖ్య ఉద్దేశ్యం వివరించి అగ్నిమాపక శాఖ వారు నిర్వహించే ఈ కార్యక్రమం వలన ప్రజలు తమ యొక్క ప్రాణాలు మరియు ఆస్తులను ఏ విధంగా రక్షించుకోవాలనే వాటిపై ఫైర్ సర్వీస్ డిపార్ట్మెంట్ వారు ఈ వారం రోజులు అన్ని ముఖ్యమైన ప్రదేశాలలో తిరుగుతూ అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సులు నిర్వహించుదురని తెలిపి, తదుపరి ఫైర్ డిపార్టుమెంటు వారు వివిధ ప్రదేశాలలో జరుగు అగ్నిప్రమాదాలపై ఫైర్ సేఫ్టీ కొరకు రూపొందించిన కరపత్రాలు మరియు గోడ పత్రికలను తమ చేతులపై ఆవిష్కరించడమైనది. చివరిగా డిఎస్పీ తాడేపల్లిగూడెం డివిజన్ వారు, సర్కిల్ ఇన్స్పెక్టర్ తాడేపల్లిగూడెం వారు మరియు విద్యార్థులు అగ్నిమాపక వాహనములకు జెండా ఊపి ప్రారంభించగా ర్యాలీగా వెళ్ళి ముఖ్య కూడళ్ళ యందు కరపత్రములు ప్రజలకు అందజేసారు. ఈ కార్యక్రమంలో కె వి.మురళీ కొండబాబు కేంద్ర అగ్నిమాపక అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## దివ్యాంగునికి తోపుడు బండి బహూకరించిన ఎమ్మెల్యే గోరంట్ల




**రాజమహేంద్రవరం పెన్ పవర్, ఏప్రిల్ 14:**అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్ జన్మించిన రోజు భారతదేశానికి పండుగ రోజు అని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. మంగళవారం రూరల్ మండలం ధవలేశ్వరం గ్రామంలో బస్టాండ్ వద్ద అంబేద్కర్ యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్ర వేణుగోపాల్ రాయుడు హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. 16 వార్డుకు చెందిన దేవరపల్లి మణికంఠ దివ్యాంగునికి వ్యాపారం కోరకు 35 వేల రూపాయలు విలువ చేసే తోపుడు బండిని బహుకరించారు. అనంతరం అంబేద్కర్ యూత్ ఏర్పాటుచేసిన చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలం తెదేపా అధ్యక్షులు మత్సేటి ప్రసాద్, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పందురి అప్పారావు, జి.పి సింగ్ సురేంద్ర ప్రసాద్, అంబటి శ్రీనివాస్, దేవదాసు శ్రీను, తలారి ప్రసాద్, భీరా ప్రకాష్, పొన్నాల లక్ష్మీ సంతోషి, ఆళ్ల ఆనందరావు, చలమూరి సత్యనారాయణ, ఏడాకుల వెంకటేశ్వరరావు, సింగవరపు సత్యనారాయణ, సుబ్బాయమ్మ, అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక అసమానతలను రూపుమాపిన అంబేద్కర్ అన్ని వర్గాలకు న్యాయం..



రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఏప్రిల్ 14.** ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగ నిర్మాణానికి కృషిచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక అసమానతలను రూపుమాపిన మహనీయుడని పలువురు బిజెపి నేతలు ఘనంగా నివాళు లర్పించారు. మంగళవారం తాడేపల్లిగూడెం భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ 135 వ జయంతి కార్యక్రమానికి బిజెపి పట్టణ అధ్యక్షుడు దువ్వా శ్రీను అధ్యక్షత వహించారు. నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నియోజవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యులు కర్రీ ప్రభాకర్ బాలాజీ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు, ఓ బి సి మోర్చా జోనల్ ఇన్చార్జ్ అయినం బాలకృష్ణ, ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం జగపతి రామయ్య, పట్టణ అధ్యక్షుడు దువ్వ శ్రీను, ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు,ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు విఆర్విఎల్ నారాయణ, రాజు, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు కంచర్ల రాజా, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలుగోకా మహాలక్ష్మి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకట లక్ష్మి తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నియోజవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాల్యం నుంచి అనేక అసమానతలను అవమానాలు ఎదుర్కొని ఉన్నత విద్యావంతుడై భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలకపాత్ర వహించారని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలే కాకుండా అన్ని వర్గాల వారికి మహిళలకు హక్కులు కల్పించిన మహనీయుడు బిఆర్ అంబేద్కర్ అని నివాళులర్పించారు. జాతి కౌన్సిల్ మాజీ సభ్యులు కర్రీ ప్రభాకర బాలాజీ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ప్రపంచవ్యాలను అత్యుత్తమ రాజ్యాంగ రూపకల్పనకు కృషి చేశారని పేర్కొన్నారు. తద్వారా అస్పృశ్యత సామాజిక అసమానతల నిర్మూలనలకు బాటలు వేశారన్నారు. దేశ అభ్యున్నతికి ఎంతో దోహదపడిందని నివాళులర్పించారు, బిజెపి జిల్లా మీడియా ఇన్చార్జి నరిసే సోమేశ్వరరావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం ఆదర్శనీయమని కొనియాడారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మించిన, విద్యాభ్యాసం చేసిన పాఠశాల, నివాసం, ఇంగ్లాండ్లో ఆయన ఉన్నత విద్యాభ్యాసం వెళ్ళిన నివాసాలను పంచ తీర్థాలుగా కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిందని పేర్కొన్నారు. పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ అంటరానితనం అస్పృశ్యత నిర్మూలనే కాకుండా దేశంలో అన్ని వర్గాల వారికి సమగ్రమైన హక్కులు కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేనని కొనియాడారు, ఓబీసీ మోర్చా జోనల్ ఇన్చార్జ్ అయినా బాలకృష్ణ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని నిర్మాణం చేశారన్నారు. తద్వారా సమాజంలో అట్టడుగు వర్గాల వారికి రిజర్వేషన్లతో పాటు మహిళల అభ్యున్నతి కోసం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం జగపతి రామయ్య, రామగాని సత్యనారాయణ, మహిళా మోర్చ పట్టణ అధ్యక్షురాలు గోక మహాలక్ష్మి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకటలక్ష్మి, వి ఆర్ వి ఎల్ నారాయణ, కార్యదర్శులు కసిరెడ్డి నాగ దుర్గ, పోతురెడ్డి రాజారావు, తుమరాడ చిన్నా, పాటే నాగేశ్వర రావు, బెనర్జీ, భీమవరపు వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు మారిశెట్టి నరసింహ మూర్తి యువమోర్చ అధ్యక్షులు కంచెర్ల రాజా, చేకూరి బంగార్రాజు, సన్నిధి లక్ష్మి దుర్గా,కర్రి విజయకుమారి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈతకోట తాతాజీ, బాలకృష్ణ దువ్వా శ్రీను తదితరులు స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలి. ఎమ్మెల్యే మద్దిపాటి.







**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రియల్ 14.** అంబేద్కర్ ఒక వ్యక్తి కాదని గొప్ప పోరాట యోదుడని స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు కొనియాడారు. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు గోపాలపురం నియోజకవర్గంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పంగిడి గూడెం గ్రామం నుండి ద్వారకా తిరుమల వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో మద్దిపాటి మాట్లాడుతూ అంబేద్కర్ దేశంలోని అన్ని వర్గాల ప్రజల యొక్క సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పోరాటాలు చేశారన్నారు. గొప్ప విద్యావేత్తగా ప్రపంచ దేశాల చేత కొనియాడి పడుతున్న ఆయన అత్యంత పేద కుటుంబంలో జన్మించి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఉన్నతమైన చదువులను చదివాడని గుర్తు చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయ శాస్త్రవేత్తగా ఎందరో మన్ననలను పొందారున్నారు. ముఖ్యంగా పేదలకు ఓటు హక్కు కల్పించడం, బ్యాంకులు ఏర్పాటు, కార్మికుల హక్కుల కోసం పోరాటం, సమాజంలో స్త్రీలకు తగిన గౌరవం వారికి విద్య ఉద్యోగాల్లో ప్రవేశం వంటివి ఎన్నో అంబేద్కర్ రూపకల్పన చేశారు అన్నారు. ముఖ్యంగా ఆనాటి సమాజంలో దళిత జాతుల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చూసి చలించిపోయి వాటి పరిష్కారానికి కృషి చేశారన్నారు. అంటరానితనం రూపుమాపడం తదితర ఎన్నో సాంఘిక పోరాటాలు చేసిన మహోన్నతమైన వ్యక్తిగా అభివర్ణించారు. నేటి యువత అటువంటి వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని విద్యలో రాణించి సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొనసాగిస్తూ మేధావులుగా తీర్చిదిద్దబడాలని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ బైక్ ర్యాలీ కార్యక్రమంలో నియోజకవర్గంలోని గోపాలపురం దేవరపల్లి నల్లజర్ల ద్వారకాతిరుమల మండలాలకు చెందిన అంబేద్కర్ యువజన సేవా సంఘాల సభ్యులు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేసిన జుత్తుగ నాని.





**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 14 :--** ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పంపిణీ చేశారు రంప ఎర్రం పాలెం గ్రామానికి చెందిన జుత్తుక నాని. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎంతో కొంత పేదరిక సహాయం చేయాలని ఒక ఉద్దేశంతో తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షులు బత్తిన రామకృష్ణ కోరిక మేరకు సుమారు 50 మంది పేషెంట్లకు హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు రాయవరపు శ్రీను, అల్లాడి అరుణ, హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ ఎల్ రామలక్ష్మి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ పండ్లు పంపిణీ కార్యక్రమంలో ప్రముఖ ఫార్మసిస్ట్ కరాసు శివరామకృష్ణ, ఎల్ఐసి సీనియర్ ఏజెంట్ గారబోయిన శ్రీనివాస్, ప్రముఖ డిస్టెన్స్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు వైవి, తదితరులు ఈ రోగులకు పండ్లు పంపిణీ చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రముఖ దాత జుత్తుక నాని మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమం చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు దాత జుత్తుగా నానిని డాక్టర్ రామలక్ష్మి అభినందిస్తూ ప్రతి ఒక్కరిలోనూ సేవా గుణం కలిగి ఉండాలని ఆమె అభినందించారు. ఈ సందర్భంగా రంప ఎర్రంపాలెం గ్రామానికి చెందిన కొండేపూడి వెంకట్ కుమార్, కొండేపూడి చైతన్య, నక్కా రమేష్, ఈత కొట్టు సురేష్, కొండేపూడి రాహుల్, ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ భాగ్యశ్రీ,మరియు హెడ్ నర్స్ విమల కుమారి, నర్స్ భాగ్యలక్ష్మి, వై సుధారాణి, మెడికల్ సిబ్బంది పవన్, రవణ, జీవ, త్రివేణి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తలారి





**కొవ్వూరు, పెన్ పవర్, ఏప్రిల్ 14:** డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా కొవ్వూరు బస్టాండ్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద వైఎస్సార్సీపీ కొవ్వూరు నియోజకవర్గ లీగల్ సెల్ ప్రెసిడెంట్ కవల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జ్ తలారి వెంకట్రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ అంబేద్కర్ అందరి నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని, అంబేద్కర్ కి నివాళులర్పించారు.

# కొవ్వూరు టీడీపీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి






**కొవ్వూరు, పెన్ పవర్, ఏప్రిల్ 14:** డా.బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కొవ్వూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. ఆయన రాజ్యాంగ రూపకర్తగా దేశానికి చేసిన అపార సేవలను కొనియాడుతూ, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంతమణి రామకృష్ణ, సూరపనేని చిన్ని, మద్దిపట్ల శివరామకృష్ణ, భావన రత్నకుమారి, టి.వి.రామారావు, దాయన రామకృష్ణ, సూర్యదేవర రంజిత్, అర్జిల్లి రామకృష్ణ, వేమగిరి వెంకట్రావు, కొక్కిరిపాటి వెంకటేష్, బర్ల శ్రీను, బొబ్బిలి పేర్రాజు, పాకా జయరాం, నాలెం శ్రీనివాస్, పొట్లూరి గాంధీ తదితర ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రిస్టియన్ రిజర్వేషన్ల పై సుప్రీంకోర్టు తీర్పు పునః సమీక్షించాలి

## వైసీపీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు





**రాజమహేంద్రవరం, పెన్ పవర్,ఏప్రిల్ 14 :** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రజలు కృషి చేయాలని ఉభయ తెలుగు రాష్ట్రాల బీసీ సంఘం జేఏసీ చైర్మన్ మార్గాని నాగేశ్వరావు పేర్కొన్నారు. మంగళవారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉభయ రాష్ట్రాల బీసీ సంఘం జేఏసీ చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాష్ రావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంట్ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ రుడా చైర్పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి హాజరయ్యారు. దాసి వెంకటరావు ఆధ్వర్యంలో స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్రైస్తవ మతం తీసుకున్న దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు వర్తించవని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ను పునః సమీక్షించాలని కోరారు. క్వారీ మార్కెట్ టీవీ రోడ్ లో తిరగట్టి దుర్గా ఆధ్వర్యంలో అంబేద్కర్ ఉచితం మెడికల్ క్యాంపు తో పాటు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. స్థానిక సువిశేష పురం లో కొల్లి వినయ్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. 46 వార్డు మురళీకృష్ణ ఆధ్వర్యంలో రామదాసు పేట, 49 వ వార్డులో గారా చంటి ఆధ్వర్యంలో
స్థానిక 50 వార్డు లాలాచెరువులో గుత్తుల హర్ష,స్థానిక ఒకటో వార్డు లాలాచెరువులో టేకుమూడి సూరిబాబు ఆధ్వర్యంలో, కంబాలచెరువు హైటెక్ బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, రాజమండ్రి పార్లమెంట్ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ లు మాట్లాడుతూ
అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ.. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ సుందర్ సింగ్, గుడాల ప్రసాద్, సురేష్, శివ, విజయ్, మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, పోలు విజయలక్ష్మి, పీత రామకృష్ణ, బిల్డర్ చిన్న, చోటా ఖాన్, , కృష్ణవేణి, త్రినాథ్, దూలం ప్రసాద్, సతీష్ రెడ్డి, మునీశ్వరరావు, పులి సాగర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అర్బన్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 14 :** నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ శిల్పి, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు రాజమండ్రి అర్బన్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు బాలేపల్లి మురళిధర్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా, పార్లమెంట్ కోఆర్డినేటర్ టికే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ, దేశంలో అణగారిన వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు, సామాజిక న్యాయం స్థాపనకు ఆయన చేసిన కృషి అపూర్వమన్నారు. ఈ కార్యక్రమం లో పీసీసీ ఉపాధక్ష్యులు మార్టిన్ లూథర్,జిల్లా డాక్టర్ సెల్ చైర్మన్ రాజశేఖర్, క్రిస్టియన్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి సిందియా రాణి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు మోత శారదా, బర్రె . సుబ్రహ్మణ్యం, సాక పుల్లారావు,ఏళ్ళ వీర భద్రరావు, అర్బన్ బీసీ సెల్ చైర్మన్ తాడి. సూరిబాబు, లలిత,అంజలి, హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com


## బి.సి.కాలనీలో135వ.డాక్టర్,అంబేద్కర్,జయంతి



**వి.ఆర్.పురం పెన్.పవర్.ఏప్రిల్.14**
మండలంలోని వి.ఆర్.పురం బి.సి.కాలనీలో మంగళవారం ఎమ్మార్పీఎస్.కమిటీ ఆధ్వర్యంలో 135వ.డాక్టర్,అంబేద్కర్,జయంతి,వేడుకలుఘ నంగానిర్వహించడం జరిగింది.డాక్టర్,అంబేద్కర్, జయంతి,కార్య క్రమానికి ముఖ్యఅతిథులుగాబాల హక్కులసంరక్షణ కమీషన్,సభ్యులు వి.గాంధీబాబు, వి.ఆర్.పురం ఎస్.ఐ.సాధిక్,వి.ఆర్.పురంమండల కూటమిపార్టీల నాయకులు పాల్గొని,డాక్టర్,అంబేద్కర్, చిత్రపటానికి,పూలమాలలువేసి,నివాళు లుఅర్పించారు.అనంతరం జయంతివేడుకలో నాయకులు మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన మహామేధావి,డాక్టర్, అంబేద్కర్,1891ఏప్రిల్.14వ.తారీకున మహారాష్ట్రలో జన్మించారు.డాక్టర్,అంబేద్కర్,ప్రతి భను గుర్తించిన కొలంబియా యూనివర్సిటీ(అమెరికా) వెస్టన్ సిడ్నీ యూనివర్సిటీ(ఆస్ట్రేలియా)లండన్,స్కూల్,ఆఫ్,ఎక నామిక్స్(బ్రిటన్)యూనివర్సిటీలలోఅనేక విదేశాల్లో డాక్టర్,అంబేద్కర్,విగ్రహం పెట్టుకున్నారని,కొనియా డారు.ఈ కార్యక్రమంలో బి.సి.కాలనీ,ఎమ్మార్పీఎస్. కమిటీనాయకులు వివిధపార్టీల నాయకులు బి.సి. కాలనీ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గంగవరం లో అంబేద్కర్ జయంతి వేడుకలు


గ్రామసభలో అభివృద్ధి అంశాలపై చర్చ



**గంగవరం, పెన్ పవర్,ఏప్రిల్ 14 :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా గంగవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ లక్ష్మణరావు అధ్యక్షత వహించారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో చట్టబద్ధ గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "జలధార – జల హారతి" కార్యక్రమం కింద గుర్తించిన అభివృద్ధి పనులపై సమగ్రంగా చర్చించారు. గ్రామంలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల సమస్యలు వంటి అంశాలు ప్రధానంగా ప్రస్తావనకు వచ్చాయి.ఈ కార్యక్రమంలో ఏపీఓ ప్రకాష్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, కూటమి నాయకులు సారపు పావని, సారపు సత్యవేణి, పెసా సెక్రటరీ చిన్నిబాబు, ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ, ఆరోగ్య, ఉపాధి హామీ (ఎంఎన్ఆర్ఈజీఎస్), సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## భీమడోలు మండలం పూల నాగేశ్వరాపురం గ్రామంలో 135వ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి





**పెన్ పవర్ । ఏలూరు జిల్లా, భీమడోలు**
భీమడోలు మండలం పూల నాగేశ్వరాపురం గ్రామంలో 135వ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమాన్ని భీమడోలు ఎస్సై మదీనా భాష ఆధ్వర్యంలో నిర్వహించగా, గ్రామ యువత ఉత్సాహంగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.
ఈ కార్యక్రమంలో చొక్కా ప్రశాంత్, యర్లపాటి కళ్యాణ్, నాగేశ్వరాపురం యూత్ పాల్గొన్నారు.
అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకోవాలని ఈ సందర్భంగా పాల్గొన్నవారు తెలిపారు.

## సామాజిక అసమానతలను రూపుమాపిన అంబేద్కర్ అన్ని వర్గాలకు న్యాయం..



రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 14.**డా.. బి ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా
తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో పలుచోట్ల ఆయా యూత్ సభ్యుల ఆధ్వర్యంలో జరిగినటువంటి అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, తాడేపల్లిగూడెం పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్..
గొర్రెల శ్రీధర్ ఈ సందర్భంగా ముందుగా తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జి శ్రీ వలవల బాబ్జీ గారి ఆధ్వర్యంలో.. తాడేపల్లిగూడెం టీడీపీ పార్టీ కార్యాలయంలో 18వ వార్డు, తాళ్ళ ముదునూరుపాడు, హరిజన పేటలో.. నవచైతన్య యూత్ ఆధ్వర్యంలో కుంచనపల్లి గ్రామంలో సాగర్ వారిమిత్రబృందం ఆధ్వర్యంలో, 16వ వార్డు, రిక్షా పుంత ఏరియా యువ శక్తి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో,4 వ వార్డు, రాపాక నాని వారి అంబేద్కర్ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో. కె. పెంటపాడు అంబేద్కర్ అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి ఆయన ఈ సమాజానికి చేసినటువంటి సేవలను గూర్చి, అదేవిధంగా రాబోవు తరాలందరూ కూడా ఆయన్ని ఆదర్శంగా తీసుకునే విషయాల గురించి తెలియజేస్తూ.... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు ఆచరించి.. అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని తెలియజేశారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## రాజవరం గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు





**గంగవరం, పెన్ పవర్ ఏప్రిల్ 14:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రాజవరం గ్రామంలో సిటిజన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చినబాబు నిడమర్తి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ వర్గాలకు హక్కులు కల్పించడంతో పాటు మహిళలకు సమాన హక్కులు అందించిన విషయాలను వివరించారు. సమాజ అభివృద్ధికి విద్యే ప్రధాన సాధనమని నేతలు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వైఎస్సార్సీపీ యువ నాయకుడు పండా సిద్ధార్థ దొర, మహిళా ప్రతినిధి కుంజం సత్యవతి, హ్యూమన్ రైట్స్ ప్రతినిధి బి. వెంకటేష్ తదితరులు ప్రసంగించారు.అనంతరం నిర్వాహకులు డాక్టర్ చినబాబు, సుజాత దంపతులతో పాటు పలువురు అతిథులను సన్మానించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కినివాళులర్పించిన బిజెపి నాయకులు.



**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 14:--** నవభారత రాజ్యాంగ చట్ట నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గోకవరం దేవీ చౌక్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం ఉదయం బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, బిజెపి సీనియర్ నాయకుడు ఉంగరాల ఆది విష్ణు మాట్లాడుతూ అంబేద్కర్ జీవితము నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని ఆయన జీవితము వడ్డించిన విస్తరి కాదని పూలపాన్పు కాదని ఆయన ప్రస్థానం నల్లేరు మీద నడకలాగా సాగలేదని అనేక అటు పోట్లను ఎదుర్కొని పేదరికాన్ని అధిగమించి అంటరానితనాన్ని అధిగమించి తన మేధాశక్తి చేత తన ప్రతిభా పాటవాల చేత అత్యున్నతమైనటువంటి స్థానానికి చేరుకున్నారని భారత రాజ్యాంగ పరిషత్ చైర్మన్గా భారత రాజ్యాంగ నిర్మాణంలో ప్రధాన పాత్ర వహించి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని, తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యదర్శి కోనా వెంకట సురేష్, మండల బిజెపి కోశాధికారి ముమ్మిడివరపు రామకృష్ణ, మామిడి వీర వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



పిఎసిఎస్ అధ్యక్షుడు పాము అర్జున

**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 14:**గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని మొల్లేరు పిఎసిఎస్ అధ్యక్షుడు పాము అర్జున సూచించారు. మంగళవారం మొల్లేరు సచివాలయంలో ప్రత్యేక అధికారి డిప్యూటీ ఎంపీడీవో గోపన్న దొర అధ్యక్షతన జరిగిన గ్రామ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో మంచినీటి అద్దం లేకుండా చర్యలు తీసుకోవాలని జలధార జలహారతి కి సంబంధించి చెరువులను గుర్తించి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని తీర్మానం చేశారు. అలాగే పంద్రప్రోలు పంచాయతీలో డిప్యూటీ ఎంపీడీవో గోపన్న దొర అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## రంప ఎర్రం పాలెంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.





**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 14 :--** ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు మండలంలోని ఘనంగా నిర్వహించారు యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమానలేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం ఆయన నీలి రంగు జెండా ఎగరవేశారు. అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు నక్క రమేష్ గుల్ల రాంబాబు తలారి వంశీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మానవ హక్కుల ఫౌండేషన్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బత్తిన రామకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరించగా ప్రభుత్వ ఆస్పటల్ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ పెనుగొండ సత్యానందం ముగింపు ఉపన్యాసాన్నిచ్చారు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహ దాత అల్లాడి ఇమ్మానుయేలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను గ్రామస్తులకు వివరించారు. గోకవరం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాటి రాంబాబు, గ్రామ మాజీ సర్పంచ్ తొౌట్ట సత్యనారాయణ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాల్లో పాల్గొని నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో ఫీల్డ్ లేబర్ కో–ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ తాడేపల్లి ప్రసాద్ కార్యదర్శి గోవ్వడ అన్నవరం, దళిత పెద్దలు పోలవరపు పాండవులు, గుడిసె శేషయ్య, గోలి ముసలయ్య, బత్తిన ముసలయ్య, హాజరు కాగా అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలోని భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు మహిళలు యువకులు వందలాదిగా హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఘన నివాళులర్పించారు. అనంతరం గ్రామ పురవీధుల్లో భారీ ఊరేగింపు నిర్వహించారు.


# రంపచోడవరం లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు






**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ఏప్రిల్ 14 :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రంపచోడవరం ఐటిడిఏ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్. బొజ్జిరెడ్డి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత ముఖ్య అతిథులుగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిందని పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారా అంటరానితన నిర్మూలనకు మార్గం సుగమమైందని, పేద, బడుగు, బలహీన వర్గాలకు రాజకీయాల్లో మరియు ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు కావడం జరుగుతోందని తెలిపారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్. బొజ్జిరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. ప్రభుత్వ పథకాలను గిరిజనులు వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని, అంబేద్కర్ సేవలను ఎప్పటికీ మరవకూడదని పేర్కొన్నారు.అనంతరం అధికారులు, ప్రజా ప్రతినిధులు అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అలాగే అంబేద్కర్ సెంటర్‌లోని విగ్రహానికి కూడా పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి. అంబేద్కర్, ఏపీఓ జనరల్ డి.ఎన్.వి. రమణ, డీఆర్‌డీఏ పీడీ రత్నాకరరావు, జిల్లా నైపుణ్య అధికారి సుధాకర్ రావు, ఐసిడిఎస్ పీడీ కే. ఉమా, వ్యవసాయ శాఖ అధికారులు, ఐటిడిఏ సిబ్బంది, దళిత సేవ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్కొండ , దొరమామిడి పంచాయతీల లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**గంగవరం, పెన్ పవర్ ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని గంగవరం మండలంలోని లక్కొండ, దొరమామిడి పంచాయతీలలో ప్రత్యేక అధికారి మండల వ్యవసాయ అధికారి కె విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన జీవిత చరిత్ర, సమాజానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని స్పెషల్ ఆఫీసర్ విశ్వనాథ్ పేర్కొన్నారు.గ్రామ ప్రజలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని సంకల్పం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి అంబేద్కర్ చూపిన మార్గం అనుసరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి.. పాల్గొన్న పలువురు ప్రజాప్రతినిధులు



**పెన్ పవర్ ఏలూరు జిల్లా, ఉంగుటూరు । ఏప్రిల్ 14**

ఉంగుటూరు మండలంలోని పలు గ్రామపంచాయతీల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు.

పంచాయతీ సర్పంచుల పదవీకాలం ముగియడంతో జిల్లా కలెక్టర్ నియమించిన ప్రత్యేక అధికారులు ఈరోజు నిర్వహించిన ప్రత్యేక గ్రామసభల్లో సర్పంచ్ హోదాలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులు అర్పించారు.

ఉంగుటూరు మండలంలోని ఏ గోకవరం, నాచుకుంట, ఉంగుటూరు తదితర గ్రామపంచాయతీల్లో జరిగిన కార్యక్రమాల్లో గౌరవ శాసనసభ్యులు శ్రీ పత్సమట్ల ధర్మరాజుతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

అలాగే ఏ గోకవరం, నాచుకుంట, ఎల్లమెల్లి, రావులపారు గ్రామాల్లో జరిగిన గ్రామసభలకు, అంబేద్కర్ జయంతి వేడుకలకు ఉంగుటూరు మండల అభివృద్ధి అధికారి శ్రీ జి.ఆర్. మనోజ్ హాజరయ్యారు.

మండల రెవెన్యూ అధికారి పూర్ణచంద్ర ప్రసాద్ ఉంగుటూరు, నారాయణపురం గ్రామాల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు.

ఇదే సందర్భంలో ఉంగుటూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి గంటా శ్రీలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “అంబేద్కర్ కేవలం దళిత వర్గాలకు మాత్రమే కాకుండా దేశ ప్రజలందరికీ మేలు చేసిన మహానాయకుడు. ఆయన అందరివాడు. మహిళలకు అనేక హక్కులు కల్పించిన గొప్ప వ్యక్తి” అని కొనియాడారు.

అనంతరం సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ముత్తయ్య, కార్యాలయ పర్యవేక్షణ అధికారి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## చింతూరులో అంబేద్కర్ 135వ జయంతి నిర్వహణ



**చింతూరు, పెన్ పవర్, ఏప్రిల్ 14:**భారత రాజ్యాంగ నిర్మాత, బహుజనుల దిక్సూచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు చింతూరులో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా స్థానిక ఆయుర్వేద వైద్యులు, జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు మొహమ్మద్ జమాల్ ఖాన్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రత్యేక కేక్‌ను కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా మొహమ్మద్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ, భారతదేశానికి దిశా నిర్దేశం చేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లే దేశ ప్రజలు స్వేచ్ఛాయుత జీవితం గడుపుతున్నారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలు కూడా ఆదర్శంగా తీసుకుంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతూరు సి.ఐ గోపాలకృష్ణ, ఎస్సై, కూటమి నాయకులు చిట్టిబాబు, బట్ట లక్ష్మణ్, సుప్రజ, పసుపులేటి సాల్మన్ రాజు, ఎం.డి రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత చదువుల్లో రాణించాలి. విశ్రాంత ఉపాధ్యాయులు.





**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 14.**

యువత భారత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మహోన్నతమైన వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని చదువుల్లో రాణించాలని విశ్రాంత ఉపాధ్యాయులు సూచించారు. మండలంలోని వాదాలకుంట గ్రామంలోని కొత్తపేటలో అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు విశ్రాంత ఉపాధ్యాయులు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన కేక్ ని కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు మల్లిపూడి సతీష్, చింతలపూడి భాస్కరరావు, గాలింకి అరుణ్ కుమార్, కొత్తపల్లి మోహన్ రావు లు మాట్లాడుతూ యువత అంబేద్కర్ లాంటి మహోన్నతమైన వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆనాటి సమాజంలో దళితులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉండేవారన్నారు. ముఖ్యంగా చదువుకు ఆమడ దూరంలో సమాజం పెట్టేదన్నారు. అటువంటి వ్యతిరేక పరిస్థితులను అధిగమించి ఎన్నో కష్టాలను ఎదుర్కొని అంబేద్కర్ ఉన్నత చదువులు చదివి ప్రపంచ మేధావిగా పేరు ప్రఖ్యాతలు గడించారన్నారు. ఒక దళిత జాతిలో పుట్టి భారత రాజ్యాంగ రచనలు ప్రముఖ పాత్ర పోషించి అందరి చేత మన్ననలను పొందారని కొనియాడారు. కేవలం ఒక్క భారతదేశంలోనే కాకుండా దేశ విదేశాలు ఆయన యొక్క మేధాశక్తిని గుర్తించి నేటికీ కొనియాడ బడటం భారతీయులు గర్వించదగ్గ విషయంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు పెనుమాల వెంకట్రావు, మరపట్ల అక్కయ్య, నేలపాటి లక్ష్మణరావు, పాముల ముసలయ్య, ఈబుజర్ల నందియ్య, నూతలపాటి నందియ్య, పాముల వెంకటేష్, మర పట్ల వెంకటేష్, బొందల మోహన్ రావు, మరపట్ల శ్రీను యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే దేవరపల్లి మండలం యాదవోలు గ్రామంలో అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు చిన్నాయి గూడెం సొసైటీ మాజీ డైరెక్టర్ యంట్ర ప్రగడ మంగారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి కమిటీ సభ్యులు రాజేష్, అమిత్ చందు, బాలు, కృష్ణమోహన్, స్వరూప్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్దగూడెం ఎస్సీ హాస్టల్ వద్ద అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ప్రముఖుల హాజరై అంబేద్కర్కి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాత్రి జరిగిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## వై రామవరం లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**వై రామవరం, పెన్ పవర్,ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను వై. రామవరం లో సోమవారం ఘనంగా నిర్వహించారు.

వై రామవరం మండల కేంద్రంలో అంబేద్కర్ 135వ జన్మదిన సందర్భంగా ఆయన విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. మండల మాజీ టిడిపి అధ్యక్షులు రమణారెడ్డి, మాజీ ఎంపీపీ గొర్లె శ్రీకాంత్, పలువురు ఉద్యోగులు, ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయసాధనే దేశాభివృద్ధికి మూలం





**గంగవరం /రాజవొమ్మంగి, పెన్ పవర్, ఏప్రిల్ 14:**అంబేద్కర్ ఆశయాల అమలుతోనే దేశం అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పేర్కొన్నారు.రాజవొమ్మంగి మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు, ఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తొలుత గ్రామంలో ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం దేశానికి మార్గదర్శకమని అన్నారు. 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలో జన్మించిన ఆయన భారత రాజ్యాంగ రూపకర్తగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళా హక్కులు, కార్మిక హక్కుల సాధనలో అంబేద్కర్ చేసిన సంస్కరణలు నేటి సమాజానికి పునాది అని తెలిపారు. కార్మికుల పని గంటలను 12 గంటల నుంచి 8 గంటలకు పరిమితం చేయడం, మహిళలకు ప్రసూతి సెలవులు అమలు చేయడం వంటి నిర్ణయాలు ఆయన దూరదృష్టికి నిదర్శనమని అన్నారు. అంటరానితనం నిర్మూలనకు ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు.అంబేద్కర్ ప్రతిభను ప్రపంచం గుర్తించిందని, అనేక అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు ఆయనకు గౌరవం ఇచ్చాయని తెలిపారు. భారత ప్రభుత్వం 1990లో ఆయనకు భారతరత్న పురస్కారం ప్రదానం చేయడం ఆయన గొప్పతనానికి నిదర్శనమని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ఏఎంసి చైర్మన్ లోతా లక్ష్మణరావు, సొసైటీ అధ్యక్షులు ముప్పన కేశవ్, మహిళా నాయకురాలు ముప్పన సావిత్రి, నాయకులు గట్టి మాణిక్యం, వాసంశెట్టి గంగాధర్, బొదిరెడ్డి త్రిమూర్తులు, గణజాల తాతారావు, జెట్టి మధు, ప్రశాంత్ వర్మ, నల్లా సత్తిబాబు తదితరులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి



**వై రామవరం,పెన్ పవర్, ఏప్రిల్ 14:** రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వై రామవరం సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత 135వ జన్మదినోత్సవం సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులతో ఆమె ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల వైఎస్ఆర్సిపి నాయకులు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు.

# బూరుగుపుడి పంచాయతీలో గ్రామసభ అంబేద్కర్ వేడుకల..

## ముఖ్యఅతిథిగా డి ఎల్ పి ఓ నాగలత, జనసేన నాయకులు అడపా శ్రీనివాస్..



**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రియల్14:** బూరుగుపూడి పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ మరియు అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి ఎల్ పి ఓ నాగలత మరియు జనసేన నాయకులు అడపా శ్రీనివాస్ హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనసేన నాయకుల అడపా శ్రీనివాస్ మాట్లాడుతూ బూరుగుపూడి గ్రామానికి15 ఆర్థిక సంఘం నిధులు పంచాయతీ ఎలక్షన్లు జరిగే విధంగా చూడాలని డీఎల్పీఓ ని గ్రామస్తులు అడపా శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో ఫిషర్ మాన్ సొసైటీ ప్రెసిడెంట్ వేము దాసు సూర్యారావు,సెక్రెటరీ మద్ద వీరన్న,గండి విజయ్ కుమార్, చిన్న బుజ్జి,జాల శ్రీను, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ పాల్గొనకుండా గ్రామసభలా?

**వై రామవరం, పెన్ పవర్,ఏప్రిల్ 14:** మండలంలో పంచాయితీల స్పెషల్ ఆఫీసర్ లేకుండా గ్రామ సభలో నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన చట్టబద్ధత గ్రామసభలు సోమవారం ఏప్రిల్ 14వ తేదీన జరిగిన దాఖలాలు లేవని స్థానికులు తెలిపారు. ఈ గ్రామ సభలో ఏప్రిల్ 14వ తేదీ నుండి 18 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని సర్కులర్లో పేర్కొన్నారు. సోమవారం నిర్వహించవలసిన గ్రామసభ ముందు రోజున నిర్వహించారని ఆయా గ్రామస్తులు తెలిపారు. ఎంపీడీవో కు తెలియకుండా డిప్యూటీ ఎంపీడీవో షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందని ఎంపీడీవో బాపన్న దొర తెలిపారు. ఏప్రిల్ 14వ తేదీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి అయినా గ్రామ సభ షెడ్యూల్ విడుదల చేశారని తెలిపారు. ఈ విషయం ఏ ఒక్క పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు కు తెలీదని అన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి నిర్వహించ తలపెట్టిన గ్రామసభలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

## కోరుకొండలో అంబేద్కర్ జయంతి వేడుకలు..

### నివాళులర్పించిన రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి..



**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రిల్ 14:** మండల కేంద్రమైన కోరుకొండ బస్టాండ్ సమీపంలో వద్ద అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు మరియు రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తనకాల నాగేశ్వరరావు, కంటే కేశ్వర రావు, అడపా వీరబాబు, తెలగంశెట్టి శ్రీను, రొంగల శ్రీను, కొయ్య సామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

## జి వేమవరం గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**కాకినాడ, పెన్ పవర్ ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా జి వేమవరం గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.గ్రామ ప్రజలు, నాయకులు భారీగా పాల్గొని అంబేద్కర్కు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు మాత సుబ్రహ్మణ్యం, జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు గుత్తుల శ్రీనివాస్,స్టూడెంట్ జేఏసీ అధ్యక్షులు ప్రత్తిపాటి బుల్లి రాజు,బీసీ సంఘం నాయకులు అనుసూరి సతీష్ హాజరయ్యారు.గ్రామ పొలిమేరల నుంచి డప్పులు, తీన్మార్లతో ఊరేగింపుగా అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తరువాత నిర్వహించిన సమావేశంలో పలువురు నాయకులు అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. అంబేద్కర్ సమానత్వం,న్యాయం, సామాజిక చైతన్యం కోసం చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని,ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని నాయకులు పిలుపునిచ్చారు.గ్రామస్తులు,యువకులు,అంబేద్కర్ వాదులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు ఘన నివాళి

### జిల్లాలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు





**కాకినాడ, పెన్ పవర్,ఏప్రిల్ 14:** ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, త్యాగాలను ప్రతి ఒక్కరూ గుండెల్లో పెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు.జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంద్రపాలెం కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ కాంస్య విగ్రహానికి జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ అర్బన్ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం భారత ప్రజాస్వామ్యానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. వివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి మన దేశానికి అనువైన, సమగ్ర రాజ్యాంగాన్ని రూపొందించడం ఆయన దూరదృష్టికి నిదర్శనమన్నారు. న్యాయ, శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలకు స్పష్టమైన విధివిధానాలు రూపొందించి ప్రజాస్వామ్య పాలనకు మార్గదర్శకత్వం వహించారని తెలిపారు.బడుగు, బలహీన వర్గాల సామాజిక న్యాయం కోసం అహర్నిశలు పోరాడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. మహిళలకు ఓటు హక్కు కల్పించడం, సమాన హక్కులు అందించడం ఆయన కృషి ఫలితమని పేర్కొన్నారు. విద్య ప్రాముఖ్యతను గుర్తించి ప్రతి కుటుంబం తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమానికి పలు పథకాలు అమలు చేస్తోందని, హౌసింగ్, ఉచిత విద్యుత్, పీఎం సూర్యఘర్ పథకం ద్వారా సౌరశక్తి సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించినట్లు వెల్లడించారు.ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ అంబేద్కర్ దేశంలో అసమానతలను తొలగించేందుకు చేసిన కృషి అపూర్వమని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ అంబేద్కర్‌పై కవిత చదివి వినిపిస్తూ ఆయనను "అంధకారంలో న్యాయదీపం"గా అభివర్ణించారు. ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం కారణంగానే సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సభలో పాల్గొన్నవారు పిలుపునిచ్చారు.

## 8500 మంది విద్యార్థులకు దివిస్ లేబరేటరీస్ రూ.3.10 కోట్ల విరాళం





**కాకినాడ, పెన్ పవర్,ఏప్రిల్ 14:** జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న 8,500 మంది విద్యార్థులకు దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ సంస్థ రూ. 3.10 కోట్ల విలువైన వస్తువులను విరాళంగా అందించినట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా మొదటి విడతగా 500 పరుపులను జిల్లాలోని నాలుగు బీసీ హాస్టళ్లకు పంపిణీ చేయడానికి సిద్ధం చేసిన వాహనాన్ని మంగళవారం కాకినాడ కలెక్టరేట్ వద్ద కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం దివిస్ లేబరేటరీస్ చేసిన ఈ సేవ అభినందనీయమని పేర్కొన్నారు.వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థం పరుపులు, ఎల్ఈడి ట్యూబ్ లైట్లు, సీలింగ్ ఫ్యాన్లు, దోమతెరలు, ఆర్ఓ ప్లాంట్లు, ఇన్వర్టర్లు వంటి అవసరమైన సామగ్రిని సమకూర్చినట్లు తెలిపారు.మొత్తం అందించిన సామగ్రిలో పరుపులు 5,635, ఎల్ఈడి ట్యూబ్ లైట్లు 1,477, సీలింగ్ ఫ్యాన్లు 1,157, దోమతెరలు 563, ఆర్ఓ ప్లాంట్లు 47, ఇన్వర్టర్లు 49 ఉన్నాయని వివరించారు. ఈ వస్తువులను దశలవారీగా సంబంధిత సంక్షేమ వసతి గృహాలకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ విరాళం ద్వారా విద్యార్థులు మరింత సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించే అవకాశం లభిస్తుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీవో పీ. త్రినాథ్, దివిస్ లేబరేటరీస్ ప్రతినిధులు ఆర్. సుధాకర్, హెచ్ఆర్ హెడ్ ఆర్.బి. వాసుబాబు, మేనేజర్ కె. తేజ, ఎన్. బాలకృష్ణ, బీసీ హాస్టల్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ మార్గం స్ఫూర్తి





**కొత్తపేట, పెన్ పవర్, ఏప్రిల్ 14:**డాక్టర్ అంబెడ్కర్135వ జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం బిల్లకుర్రు గ్రామం నెల్లివారి పేటలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజలు కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మాట్లాడిన వారు,అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహానుభావుడని కొనియాడారు. భారతదేశానికి దిశా, దశ నిర్దేశం చేసిన రాజ్యాంగాన్ని రూపొందించి సమానత్వానికి పునాది వేసిన మహోన్నత నాయకుడని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి ఆయన అందించిన రాజ్యాంగం గొప్పదనాన్ని వారు గుర్తుచేశారు.అస్పృశ్యతను ఎదుర్కొన్నప్పటికీ వెనుకడుగు వేయకుండా ఉన్నత విద్యను అభ్యసించి ఆర్థిక శాస్త్రంలో పీహెచ్డీ సాధించడం ఆయన సంకల్పబలాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా యువత అంబేద్కర్ ఆశయాలను అనుసరించి విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ మార్గం ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.